RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 25 పేజీలు: 08 బుధవారం 09 జులై 2025

# సీఎం చర్చ ఎక్కడ పెట్టినా ఒకే.



ప్రజా గొంతుక డెస్క్ సవాల్‌కు సిద్ధమని ఇవాళ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కు రావాలంటూ ప్రతిసవాల్ విసిరారు. చెప్పినట్లుగానే కేటీఆర్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కు వెళ్లారు. అయితే సీఎం ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించి కేంద్రమంత్రులను కలుస్తున్నారు. సీఎం ఢిల్లీలో ఉంటే మంత్రులైనా చర్చకు రావాలని కేటీఆర్ అన్నారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదన్నారు. 'రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించి చెప్పిన టైమ్‌కు ప్రెస్ క్లబ్‌కు వచ్చాం. కనీసం మంత్రులైనా వస్తారనుకున్నా.. కానీ ఎవరు రాలేదు" అని కేటీఆర్ విమర్శించారు. రైతులపై సీఎం, మంత్రులకు గౌరవం లేదన్నారు.రైతుల సంక్షేమంపై రేవంత్ అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే 600మందికి పైగా రైతులకు రైతు బంధు రాలేదన్నారు. రైతుల మరణాల లిస్టు కూడా రెడీగా ఉందని చెప్పారు. రైతుల సంక్షేమంపై చర్చించడానికి రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌కు కేటీఆర్ మరో సవాల్ విసిరారు. "సీఎం చర్చ ఎక్కడ పెట్టినా ఒకే. చర్చ కోసం అవసరమైతే రేవంత్ తన ఇంటికి రమ్మన్నా వెళ్తా. చర్చించే సత్తా లేకపోతే మరోసారి సవాళ్లు విసరొద్దు" అని కేటీఆర్ అన్నారు. దమ్ముంటే రేవంత్ చర్చకు రావాలి.. లేదా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఎన్నికల్లో డిపాజిట్ దక్కదు

## కేటీఆర్ మాటలు జాగ్రత్తగా మాట్లాడాలి.. భట్టి ఫైర్



ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ సీఎం భట్టి మండిపడుతూ బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో లక్ష కోట్ల అప్పులు చేశారు. కానీ ఇప్పటి ప్రభుత్వం ఆ భారాన్ని ప్రజలపై మోపలేదు. మనపై అవాకులు చెవాకులు మాట్లాడే బీఆర్ఎస్ నాయకులకు నేను ఓ స్పష్టమైన సవాల్ చేస్తున్నాను.. అసెంబ్లీకి రండి, అన్ని విషయాలపై చర్చిద్దాం. ప్రెస్ క్లబ్ కాదు, ప్రజా ప్రతినిధుల సభ అయిన అసెంబ్లీనే సరైన వేదిక అని తెలిపారు.కేటీఆర్ మాటలపై స్పందించిన భట్టి.. "నోరు ఉందని ఏది పడితే తట్టకుండా మాట్లాడితే ఎలా? గతంలో మీరు ఉన్నప్పుడు విద్యుత్ వినియోగం ఎంత? డిమాండ్ ఎంత? ఇవన్నీ మర్చిపోతే ఎలా? ఇప్పుడు రెండు వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతలు లేవు" అని అన్నారు."నువ్వు మాట్లాడినట్టుగా మళ్లీ మాట్లాడితే ఈసారి ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కదు" అంటూ హెచ్చరించారు. అంతేకాక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని కూడా ఖండించారు. "నదుల బేషన్‌లు కూడా తెలియవంటారా? ఇది ఎలాంటి విమర్శ?" అంటూ ప్రశ్నించారు.

# శ్రీ రాముడు మావాడే..

## నేపాల్ ప్రధాని వివాదాస్పద వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్ రాముడి జన్మస్థలంపై నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాముడు తమ దేశంలోనే జన్మించాడని ఆయన పేర్కొన్నారు.శ్రీరాముడు నేపాల్‌లోనే జన్మించాడని ఓలి పునరుద్ఘాటించారు. వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే తాను ఈ మాట చెబుతున్నానని తెలిపారు. ఈవిషయం ప్రచారం చేయడానికి దేశ ప్రజలు ఏమాత్రం సంకోచించవద్దని పిలుపునిచ్చారు.



# జిల్లాలకే ఉచిత బస్సు ప్రయాణం..



ప్రజా గొంతుక డెస్క్ ఏపీ మహిళలకు సీఎం చంద్రబాబు నాయుడు తీపికబురు చెప్పారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై సీఎం చంద్రబాబు నాయుడు క్లారిటీ ఇచ్చేశారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంగతి తెలిసిందే. కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు ఈ ఉచిత బస్సు పథకంపై కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని మహిళలు అందరికీ ఆగస్టు 15వ తేదీ నుంచి ఫ్రీ బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని అన్నారు. అయితే, దీనికి షరతులు వర్తిస్తాయని కూడా చెప్పుకొచ్చారు. ఏ జిల్లాకు చెందిన మహిళలు ఆ జిల్లా వరకే ఉచితంగా తిరిగే అవకాశం ఉందని తేల్చి చెప్పారు. ఈ ఫ్రీ బస్సు కేవలం జిల్లాకే పరిమితమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారు.



# మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు విడుదల

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో సేవలందిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ, వారికి గత మూడు నెలలకు సంబంధించిన జీతాలను విడుదల చేసింది.ఆర్థిక శాఖ ఈ మేరకు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు కలిపి మొత్తం రూ. 150 కోట్లను మంజూరు చేసింది.ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఈ నిధులు మంగళవారం (జులై 8) గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ కానున్నాయి.



# జగన్ ఏమోషనల్

ప్రజా గొంతుక డెస్క్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమం సందర్భంగా జగన్ ఎమోషనల్ అయ్యారు

# 15 లోగా కొత్త డీసీసీ కమిటీలు



ప్రజా గొంతుక డెస్క్ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 15 తేదీలోగా కొత్త డీసీసీ కమిటీలు వస్తాయన్నారు. డీసీసీల ఎన్నిక కోసమే సీనియర్ ఇన్చార్జిలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డీసీసీల కమిటీ ప్రక్రియ పూర్తి అయ్యాక.. డీసీసీ అధ్యక్షుల నియామకం ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి ఏఐసీసీ అబ్జర్వర్లు త్వరలో రాష్ట్రానికి వస్తారన్నారు. ఈ నెల చివరి వరకు అన్ని కమిటీలు పూర్తి అవుతాయన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 09 జులై 2025

# సింగరేణి జేఏసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నేడు జరగనున్న సమ్మెకు పై అంటున్న కార్మికులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా మంగళవారం కాసిపేట -2 వ గని లో సింగరేణి జేఏసీ ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ అధ్యక్షతన గెట్ మీటింగ్ నిర్వహించారు.. ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్ అలీ, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య సిఐటియు ఏరియా కార్యదర్శి మల్లి రవీందర్ టీబీజీకేఎస్ గని పిట్ కార్యదర్శి సారంగపాణి కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక -సమ్మెకు జయప్రదం చేయాలని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మెను దేశంలో అన్ని రంగాల కార్మికులు జయప్రదం చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరుసనగా 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లు గా చేసి బడా కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని కూడా ప్రైవేటీకరణ పేరుతో అప్పగిస్తూ.. కార్మిక వర్గాన్ని అణిచివేతకు గురిచేస్తుంది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన చట్టాల వల్ల. కార్మిక సమస్యల పై మాట్లాడే కార్మిక సంఘాల ను లేకుండా చేసే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేస్తుంది కార్మిక సంఘాలు పెట్టుకునే అవకాశం లేకుండా, సమస్యలపై పోరాటం చేయకుండా, సమ్మెలో పాల్గొనకుండా అనేక చట్టాలను తీసుకొచ్చి పని గంటలలో మార్పు తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలు చేసే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది శ్రమ శక్తిని దోచి, కార్పొరేట్లకు అధిక లాభాలు కట్టబెట్టాలనే ఉద్దేశ్యంతో మోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశ పెట్టి కార్మికులు పదిగంటలు పనిచేయాలని బీజేపీ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని ప్రపంచ కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని, 'మే'డే స్ఫూర్తి, మానవత్వ విలువల్ని ప్రభుత్వాలు మంటగలుపుతు రోజుకు 10 గంటలు పనిచేయాలని ఉత్తర్వులు ఇవ్వడన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించాయినాలుగు లేబర్ కోడ్ లు అమల్లోకి వస్తే దేశంలో కార్మికులకు కనీస భద్రత, కనీస వేతనాలు, సెలవులు వంటి అనేక అంశాలను కోల్పోవాల్సి వస్తుందని జాతీయ కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఈనెల 9వ తేదీ యావత్ కార్మికలోకం సార్వత్రిక సమ్మెలో కార్మికులు అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చిప్ప నరసయ్య, బియ్యాల వెంకటస్వామి, పిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్, నరసయ్య, వెంకటేష్ ఐ ఎన్ టి యు సి నాయకులు రమేష్, కారుకూరి తిరుపతి , ఓదెలు , కుమార్ సిఐటియు నాయకులు సురేష్ టీబీజీకేఎస్ నాయకులు సారంగపాణి జేఏసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కు కొనసాగుతున్న వరద...

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జులై: 08

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు కొనసాగుతున్న వరద ఇన్ ఫ్లో 58,663 క్యూసెక్కులు.అవుట్ ఫ్లో 4,274 క్యూసెక్కులు. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు ప్రస్తుత నీటిమట్టం 530.3 అడుగులు.పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టిఎంసిలు. ప్రస్తుత నీటి నిల్వ 168.7334 టీఎంసీలు...




# పుట్టపాడులోటిబిముక్త అభియాన్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా పుట్టపాడులో టిబి ముక్త అభియాన్ కార్యక్రమము కుల్కచర్ల మండలంలో పుట్టపాడు సబ్ సెంటర్ పరిధిలో పుట్టపాడు, అంతారం,అనంతసాగర్ టిబి ముక్తాభియాన్ కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధ,రక్తపోటు,హెచ్ ఐవి, ధూమపానము,మధుమేహము, తదుపరి వ్యాధులపై అవగాహన కల్పించినారు.అవసరమైన వారికి టెస్ట్ డోస్ 20 మందికి ఇవ్వడం జరిగింది.ఎక్స్రే పరీక్షకు 15 మంది పంపించినారు. అదేవిధంగా పరీక్షలు అవసరమైన వారికి చేయించినారు.15 రోజుల పైబడిన వారికి దగ్గు ఛాతిలో నొప్పి జ్వరము బరువు తగ్గుట ఆయాసము ఉన్నవారు కచ్చితంగా తెమల పరీక్ష చేయించుకోవాలని అన్నారు.పౌష్టికాహారం కొరకు ప్రతి టిబి పేషెంటుకు 1000 రూపాయలు ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడును మరియు వీరికి 6 నెలలు మందులు ఉచితంగా అందించబడును.అదేవిధంగా హెచ్ఐవి తో ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించినారు.ఈ కార్యక్రమము 100 రోజులు టిబి అవగాహన కల్పించడం సర్వే చేయించి 58 మందికి పేషెంట్స్ ను గుర్తించడం వారికి మందులు సరఫరా చేయడము జరుగుతుందని జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్,మెడికల్ ఆఫీసర్,పల్లె దువాహన డాక్టర్ మనీష్ రెడ్డి, గోపాల్,టిబి హెల్త్ విజిటార్ రాజు నాయక్,మరియు ఏఎన్ఎం వెంకటమ్మ,ఆశలు,ప్రజలు ఉన్నారు.

# మండలలో యూరియా కొరత లేదు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలంకి జులై నెలలో యూరియా 222.28 టన్నులు అవసరం ఉంది. 8-7-2025 వరుకు మధిర మండలలో 205 టన్నులు అందుబాటులో ఉంది. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గత రెండు సంవత్సరాలలో మన మండలంలో ఉపయోగించిన యూరియాని దృష్టిలో ఉంచుకొని మనకు జిల్లా నుంచి కేటాయిస్తునారు. అంతే కాకుండా రైతులు కూడా నానో యూరియా మరియు నానో డి ఏ పి ని ఉపయోగించాలి. నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయి మరియు నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను మరియు పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుంది. 2- 4 యం ఎల్ నానో యూరియా లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. అలానే ఒక బస్తా యూరియాలో ఎంత అయితే నత్రజని పోషకం ఉంటుందో అంతే నత్రజని పోషకం 1/2 లీటరు నానో యూరియా ద్వారా లభిస్తుందని మండల వ్యవసాయి అధికారి కె. సాయిదీక్షి తెలిపారు.



# మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి నాకు అత్యంత సన్నిహితుడు

నేడు వైయస్సార్ 76వ జయంతి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల పట్టణంలో మంగళవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ తో కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీ,, శే,,డా,, రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా వారి చిత్రం పటానికి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి నాకు అత్యంత సన్నిహితులు, ఈరోజు వారు లేకపోవడం చాలా బాధాకరం వారు అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోతాయి తెలిపారుఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# నకిలీ వైద్యుల క్లినిక్ లపై (టి జి ఎం సీ)( ఐ ఎం ఏ ) టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీలు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా మంగళవారం ఈనెల 2 జూలై 2025రోజున టీజీఎంసీ ఇతికల్ కమిటీ బృందం ఐఎంఏ టాస్ఫోర్స్ బృందం వారికి అందిన ఫిర్యాదుల మేరకు ఎన్ ఎం సి , అదేశాల అనుసారం మంచిర్యాల మందమర్రి లో నకిలీ వైద్యులు నడిపిస్తున్న క్లినిక్ లపై తనిఖీలు నిర్వహించారు మోతాదుకు మించి ఆంటిబయోటిక్ మందులు, నొప్పి మందులు , ఐ వి ఫ్లూయిడ్స్,ఇతర హై షెడ్యూల్ మందులు ఇస్తూ ప్రజల ఆరోగ్యలతో చెలగాటం ఆడుతున్నారు ..టీజీఎంసీ సభ్యులు డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్ టీజీఎంసీ ఇతికల్ కమిటీ మెంబెర్ టి జి ఎం సి మెంబర్ వివరించారు వీరి బారిన పడి ప్రజలు మోసపోవద్దు అని ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దు అని, అనారోగ్య సమయం లో దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళాలని సూచించారు.నకిలీ వైద్యుల గురించి మరియు వైద్య వ్యవస్థ పైన ఎలాంటి పిర్యాదులైన ఈ నంబర్ ని 7557555777 సంప్రదించండి అని సూచించారు. డాక్టర్ సంతోష్ ( టీ జీ ఎం సి కో ఆప్షన్ మెంబెర్), డాక్టర్ ప్రవీణ్ కుమార్ ( ఐ ఎం ఏ టాస్ఫోర్స్ మెంబెర్)మొదలగు టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు ఆకస్మిక తనిఖీల్లో పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజాశేఖర్ రెడ్డిగొప్ప నాయకుడు

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్
ప్రజా గొంతుక (నర్సాపూర్ జులై08)



దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజ శేఖర్ రెడ్డి గొప్ప నాయకుడని,ఆయన ఆశయాలు మనకు మార్గదర్శకాల నీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు.మంగళ వారం నాడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజ శేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి.అనంతరం ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాజ శేఖర్ రెడ్డి గొప్ప నాయకుడని,ఆయన ఆశయాలు మనకు మార్గదర్శకాల నీ కొనియాడారు. వై ఎస్సార్ నేడు లేకపోయినా ప్రజల హృదయాలలో ఎల్లప్పుడూ ఉంటాదన్నారు.ఆ మహనీయుడు సామాన్య ప్రజలకోసం నిత్యం పోరాడిన నాయకుడన్నారు.రాజీ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలకు ఎంతో సేవ చేశాడని,ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి,మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్,శ్రీనివాస్ గౌడ్,నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్,నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,మండల అధ్యక్షుడు మల్లేశం,నర్సాపూర్ %ూూజూ% చైర్మన్ రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట (డి కుమార్ )



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచంద్ర రావు ని హైదరాబాద్ లో వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి,శు భాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు%ౌ%వారితో మాట్లాడుతూ త్వరలో నర్సంపేట నియోజకవర్గ పర్యటనకు విచ్చెయ్యవలసిందిగా కోరగా, దానికి సానుకూలంగా స్పందించడం జరిగింది

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలునిర్వహించినరామకృష్ణాపూర్కాంగ్రెస్ పార్టీ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



రామకృష్ణాపూర్ మంగళవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పల్లె రాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ను అధికారంలో నిలిపి ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధికి సంక్షేమనికి నిదర్శనమైన పథకాలగు రైతులకు ఉచిత కరెంటు, ఆపధకాలంలో వున్నవారికి 108 వాహనం సర్వీస్, పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ, ఇండ్లు లేని నిరుపేదలుకు ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరవేసి వారధి మీసేవ, భూములపైన సమగ్ర సర్వే చేయించి తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఆర్ ఓ ఆర్ చట్టం ఇలాంటి ఎన్నో పథకాలను భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసి,అమలు చేసిన గొప్ప నేత అని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు నీటిపారుదలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తెలంగాణలో ప్రాణహిత చేవెళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు శంకుస్థాపన చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము దాన్ని పక్కన పెట్టకపోతే ఈ రోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పూర్తిగా సస్యశ్యామలమై ఉండేదని వైయస్సార్ దర్శనికతను కొనియాడారు. మంచిర్యాల నడిబొడ్డున ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు వైఎస్ఆర్ హయాంలోనే నిర్మించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల వేణు, బుడిగ శ్రీనివాస్, గోపతి బానేష్,గోపు రాజం,రామ కృష్ణ,బొద్దుల ప్రేమ్ సాగర్,పసరకొండ కృష్ణ,గోళ్ళ మల్లేష్,రామ్ సాయి,రవీందర్,గూడ సత్తయ్య, లచ్చులు, మహిళ నాయకురాళ్లు పందుల సునీత, కమల,జాలిగపు రాజేశ్వరి, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 4,లేబర్ కాడ్స్ ను వెంటనే రద్దు చేయాలి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయప్రదం చేయండి 1996 కేంద్ర కార్మిక చట్టం ప్రకారం పోరాడి సాధించుకున్న 44 కేంద్ర కార్మిక చట్టాలనుండీ కేంద్రం 29 కార్మిక చట్టాలను రద్దు చేచి 15 చట్టాలను నాలుగు విబాలుగా విభజించి అమలు చేయాలని చూస్తున్న కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముగాస్తు వారికి ఉపయోగపడే 15 చట్టాలను అమలు చేయాలని చూస్తున్నారు వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల పోట్ట కోట్టాలని చూస్తున్నది కార్మికులకు ఉపయోగపడని నాలుగు కోడ్స్ ను వ్యతిరేకించలనీ మండలం కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మండల నాయకులు బొడ్డుపల్లి వెంకన్న , గజ్జల గోపాలు , ఉండ్రాజు రాజు, వెంకన్న, బొడ్డు రవి, పటేల్ లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు




# పాలిటిక్స్ పేరుతో కొందరు విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలల్లో బెదిరింపులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లాలో కొంతమంది విద్యార్థి సంఘాల నాయకుల వేధింపులు భరించలేక, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కలెక్టర్ తో పాటు సీపీ, డీఈఓ, స్థానిక ఎమ్మెల్యేలకు ఫిర్యాదు చేస్తున్నట్లు సమాచారం.ఇలాంటి వ్యవహారాలు విద్యా వాతావరణాన్ని చెడగొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.పాలిటిక్స్ పేరుతో కొందరు నాయకులు పాఠశాలల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు.బెదిరింపులు, అభ్యంతరకర వ్యాఖ్యలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయని తెలిపారు.తగిన చర్యలు తీసుకుని పాఠశాలల నిబంధనలను రక్షించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.





# పచ్చనిమాగానీగాబిఆర్ఎస్రజతోత్సవసభప్రాంగణం

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బి ఆర్ ఎస్ నాయకులు
ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నాడు చారిత్రక సభకు వేదికైంది.. నేడు చేను , చేలకతో పాడి పంటయి ప్రాణం పోసుకుందిలక్షలాది మందితో నిర్వహించిన సభ కోసం వందలాది ఎకరాల ప్రాంగణం, నేడు సాగు భూముగా సస్యశ్యామలమైందికేసీఆర్ నాయకత్వాన్ని నమ్మి రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన భూములు మళ్లీ ఏపుగా పైరులై ఎదుగుతున్నవిరైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు స్థానిక నాయకత్వం లిసంతోషంలో రైతాంగంతెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడానికి పుట్టిన ఉద్యమ పార్టీ భారత రాష్ట్ర సమితి ఆవిర్భావించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎల్కతుర్తి బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ప్రాంగణం ఎల్కతుర్తి లో నిర్వహించాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ నిర్ణయించిన పిదప వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు మరియు స్థానిక నాయకత్వం అందుకు తగ్గట్టుగా రైతులను ఒప్పించి వందలాది ఎకరాల భూమిని చదును చేసి చరిత్రలో నిలిచే విధంగా సభ నిర్వహించడం జరిగింది .అనంతరం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం భూములను యధావిధిగా వ్యవసాయ యోగ్యతకు అనుకూలంగా మార్చి మళ్లీ రైతంగానికి అప్పగించడం జరిగింది. తమ భూములలో యధావిధిగా పంటలు పండించుకుంటున్న రైతంగం.



# తాటికాయల గ్రామంలో ఘనంగా కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు

జులై 8 ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాస్క రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు కడియం అభిమానుల మధ్య కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త మాజీ సర్పంచ్ పెసరు రమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్ యాదవ్, మాట్లాడుతూ కడియం శ్రీహరి నాయకత్వంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని కొనియాడారు ఆయన ప్రజాసేవ పరిపాలన అనుభవం ప్రతీ పల్లెకు ప్రతీ ఇంటికి చేరుతుందన్నారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బల్లెపాక అన్నపూర్ణ కుమార్, గ్రామ శాఖ సెక్రటరీ శివకృష్ణ, సీనియర్ నాయకులు కనుకటి యాదగిరి, తొట్టె సదయ్య, చెల్లోజు రాజు, పెసరు బొందయ్య, నీల రమేష్, యూత్ అధ్యక్షుడు పట్ల మహేష్, నల్ల మొగిలి, చెరుకు రమేష్, నల్ల అశోక్, పెసరు శ్రీనివాస్, పెసరు కుమార్, పట్ల యాకుబ్, బొల్లెపాక ప్రవీణ్, పట్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతంగా నిర్వహించారు...

# నిజమైన నాయకుడు వైయస్సార్.దయాకర్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే బోడుప్పల్,






తెలుగు ప్రజలకు శ్రామికులకు మరిచిపోని మరపురాని గొప్ప నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి. నిత్యం ప్రజల కోసం తపించే గొప్ప వ్యక్తి అలాంటి గొప్ప వ్యక్తి పేద ప్రజల కోసం పరిపాలన సాగించినటువంటి గొప్ప మహెూన్నత వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు ఉప్పల దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూనాకు ఊహ తెలిసాకా రాజకీయాల్లో నేను ఇష్ట పడ్డ మొదటి నాయకుడు మీరు, నేను పలికిన మొట్టమొదటి జిందాబాద్ మీకే, మరువలేని మరుపురాని నాయకుడు మీరు.తెలుగు జాతి ఉన్నంత కాలం చెదిరిపోని జ్ఞాపకం నిన్న, నేడు, రేపు..ఎప్పుడు, మరెప్పుడూ మరిచిపోలేని జ్ఞాపకం.. మహానేత వైయస్సార్. తెలుగు ప్రజలంతా కుటుంబ సభ్యులుగా తలంచిన ఆత్మీయ నేత మన వైయస్సార్. 33 ఏళ్లకే పీసీసీ ప్రెసిడెంట్ పోటీ చేసిన ప్రత్యక్ష ఎన్నికల్లో ఏ ఒక్క ఎనికల్లో కూడా ఓటమెరుగని నేత. 6 సార్లు ఎమ్మెల్యేగా,4 సార్లు ఎంపీ,3 సార్లు మంత్రిగా, రెండు సార్లు ముఖ్యమంత్రి వైయస్సార్ కి మాత్రమే సాధ్యం. ఎందరో మహానుభావులు అందులో %హా=% ఒకరు .ఎ పేద ప్రజల కష్టాలు చూసి ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలను అందించిన మహానేత మన వైస్సార్? జోహార్ పెద్దాయన జోహార్



# వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులుతోకలశ్రీనివాస్రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి (డి కుమార్ )

గిర్ని బావి కేంద్రంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఎనలేని సేవలు చేశారు అన్నారు విద్యా వైద్యం ఉపాధి ఉచితంగా పేదలకు అందించారు ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో పేద ప్రజలను ఆదుకున్నటువంటి ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఉంటుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు మాజీ ఎంపీపీ లు చుక్క రమేష్ బూర్గు రవీందర్ మండల నాయకులు కామ శోభన్ జంగిల్ నాగేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక బిక్షపతి చెన్నారపు రాజు కామిశెట్టి రమేష్ మండల యూత్ నాయకులు కొలుగూరి సుమంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 09 జులై 2025

# పంచాయతీ కార్యదర్శులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను...

-గ్రామస్థాయిలో పూర్తిగా అమలు చేసి,-ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు.

గద్వాల జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నందు భారత ప్రభుత్వం పరిపాలన సంస్కర ణలు,ప్రజా ఫిర్యాదుల విభా గం,సిబ్బంది,పెన్షన్ల మంత్రిత్వశాఖ సహకారంతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ,పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యం లోసమాచారహక్కుచట్టం,గ్రామసభలపై ప్రతీ మండల నుంచి ఇద్దరు చొప్పునపంచాతీయకార్యదర్శులకుశిక్షణనిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత ముఖ్యమైందని తెలిపారు.గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలంటే,కార్యదర్శి ప్రజలతో బలమైన అనుబంధాన్ని నెలకొల్పి,వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుంటూ నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామస్థాయిలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం, ప్రజలకు అందాల్సిన సేవలు, అభివృద్ధి పనులు గ్రామసభల ద్వారానే చర్చించబడాలని,అవి పారదర్శకంగా జరగాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను అర్హుల వరకు చేరేలా చూడాలని సూచించారు.సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి ముఖ్యమైన సాధనం అని పేర్కొన్నారు. ప్రజలెవరికైనా ప్రభుత్వ పనులు, పథకాల వివరాలు తెలుసుకునే హక్కు ఉందని, అందువల్ల పంచాయతీ కార్యదర్శులు తమ వద్ద ఉన్న సమాచారాన్ని పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.మహిళా సంఘాలు,యువజన సంఘాలు, గ్రామ స్థాయిలోని ఇతర సంఘాలతో కలిసి పని చేస్తే అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ, జిల్లాలో ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కార్యదర్శులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని పంచాయతీకార్యదర్శులనుఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీపీవో నాగేంద్రం,మాస్టర్ ట్రైనర్ రిటైర్డ్ డీపీవో కృష్ణ, శిక్షణ రీజినల్ మేనేజర్ డా.హన్మంతు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల మహాగర్జనను విజయవంతంచేయండి కాళ్లజంగయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/మేడిపల్లి మండలం



ఈ రోజు మేడ్చల్ జిల్లా, బోడుప్పల్ మున్సిపాలిటీలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి (%ఎవూా%) రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీత కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతామని చెప్పి అధికారం చేపట్టి 18 నెలలైనా కానీ ఇప్పటివరకు పెన్షన్ పెంచకపోవడంతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు 13న వికలాంగుల మహా గర్జన హైదరాబాదులో లక్షలాది మందితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రేపటినుండి ప్రభుత్వానికి వివిధ రూపాలలో నిరసనలు తెలుపుటకు జూలై 9న విహెచ్పిఎస్, ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశాలు నిర్వహించి, జులై 10, 11 ,12 తేదీలలో ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేయడం జరుగుతుంది. అదేవిధంగా జులై 13 నుండి జూలై 28 వరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జిల్లాల పర్యటనలు ఉంటాయని తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ప్రభుత్వంపై తాడోపేడో తెలుసుకోవడం కోసం ఆగస్టు 13న ఎల్బీ స్టేడియం హైదరాబాదులో లక్షలాదిమంది వికలాంగులు, పెన్షన్దారులందరితో వికలాంగుల మహా గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చిప్పల శ్రీధర్, ఆవుల పాండు యాదవ్, తుక్కోజి అమర్, బోడుప్పల్ మున్సిపాలిటీ ఇన్చార్జి గుండ్ల నరసింహ 2%దీఙఖ% ప్లాట్స్ గౌరవ అధ్యక్షులు అన్నందాసు, బిక్షపతి, సలహాదారులు రాజగోపాల్ , అజీజ్ తదితరులు పాల్గొన్నారు..

# ఓటర్ జాబితా తయారీలో బిఎల్ ఓ ల పాత్ర కీలకం

తహసీల్దార్ ఆర్ రాంబాబు.... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర మండలంలో గల బిఎల్ఓ లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా శిక్షణ కార్యక్రమం స్థానిక టివిఎం స్కూల్లో తాసిల్దార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ తహసిల్దార్ ఆర్. రాంబాబు మాట్లాడుతూ బిఎల్ఓ లు అందరూ మీ పరిధిలోగల 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, ప్రతి బిఎల్వో ఫారం 6,6%ూా%,7,8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షేత్రస్థాయిలో మీ మీ విధులను చక్కగా నిర్వహించాలని మీ పాత్రను సమర్థవంతంగా పోషించాలని తెలిపారు. తరువాత ఎన్నికల డి టి డేవిడ్ కరుణాకర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ లో బిఎల్ఓ విధులు ,ఇంటింటి హౌస్ టు హౌస్ గణన గురించి మరియు ప్రతి బి ఎల్ ఓ బి ఎల్ ఓ యాప్,ఓటర్ హెల్ప్ లైన్ యాప్, సి విజిల్ యాప్ కలిగి ఉండాలని తెలిపారు.తరువాత లిమధిర నియోజకవర్గం ఏ ఎల్ ఎం టి లు ఎండి. జమీర్ జె విశ్వనాధం లు శిక్షణ కార్యక్రమంలో ఫారం 6,6%ూా%,7,8 మరియు ఇ ఆర్ ఓ ఆఫీసులో తయారు చేయవలసిన మరియు అభ్యంతరాలకు సంబంధించిన వివిధ పారాలు 9, 10, 11,11 ఏ 11 బి నజరీ నక్ష, బిఎల్ఓ ఆప్ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ బూత్ స్థాయి వాలంటీర్లు బి ఎల్ వి బూతు స్థాయి అవగాహన బృందాలు బి ఎల్ ఏ బూత్ లెవెల్ ఏజెంట్ బి ఎల్ ఏ స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఎస్ ఐ ఆర్ ల గురించి పూర్తి అవగాహనతో పి పి టి ల ద్వారా వివరించడం జరిగినది చివరగా బిఎల్ఓ ల అందరికి ఆన్లైన్ లింకు ద్వారా ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భాను ప్రసాద్ ఏ ఎస్ ఓ సాయి, ఎస్ ఏ వాసు ఆఫీసు సిబ్బంది మండలంలోని బిఎల్వోలు పాల్గొన్నారు.

# మల్దకల్ మండల స్వేరోస్ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఆరెపోగు శంకర్

ప్రజా గొంతుక ప్రతినిధి జూలై 8 మల్దకల్



స్వేరో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగుజాడల్లో ముందుకు వెళ్లే ప్రయత్నంలో మల్దకల్ మండల కేంద్రంలో స్వేరోస్ నూతన మండల కమిటీని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ అధ్యక్షులు బండారి సునందు ముఖ్యఅతిథిగా హాజరై మల్దకల్ మండల కమిటీని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సునంద మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని స్వేరోస్ ను ముందుకు తీసుకెళ్లే నిర్మాణంలో మనమందరం కూడా అక్షరం ఆరోగ్యం ఆర్థికం ఆత్మగౌరవమని నాలుగు స్తంభాలపైన నడవాల్సిన సందర్భం ఎంతైనా ఉండదని మనమందరము కూడా స్వేరోను ముందుకు తీసుకెళ్లే విధంగా మనమందరం కలిసి పనిచేయాలని కచ్చితంగా మల్దకల్ మండలంలో అన్ని గ్రామాలలో కూడా కమిటీ విలువ ఏర్పాటు చేసి స్వేరోస్ ను ముందుకు తీసుకెళ్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్నటువంటి ఆశయాలను నెరవేర్చుటకై స్వేరోను మనమందరం కూడా ఆకాశమే హద్దుగా పెట్టుకుని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచన విధానాన్ని మనమందరం కూడా అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని నాయకులుగా ఎదిగే కార్యక్రమాన్ని ముందుకు చేపడుతూ మనమందరం కూడా భవిష్యత్తులో గొప్ప నాయకులు ఎదగాలన్నది స్వేరోస్ యొక్క ముఖ్య అజెండా అని అన్నారు. మనమందరం పనిచేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు. మల్దకల్ మండల నూతన కమిటీ అధ్యక్షుడు: ఆరేపోగు శంకర్ఉపాధ్యక్షుడు: సాయి కుమార్ ప్రధాన కార్యదర్శి:ఎమ్. రవి కార్యదర్శి: ప్రశాంత్ సభ్యులు: సతీష్లక్ష్మణ్ ఆమోస్ గా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరో రవీందర్, ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి.

ఎంపిడిఓ. ఎస్,రామ్మోహన్ రావు.మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిది// (ఏలూరి, బాలకృష్ణ) జులై08::




సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలో రైతువేదిక ప్రాంత ప్రాంగణం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం లో బాగంగా ప్రత్యేక అధికారి అయిన ఎంపీడీవో ఎస్ రామ్మోహన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీఓ మాట్లాడుతూ, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు మొక్కలు నాటి సంరక్షించాలని తెలిజేశారు. కాలుష్య నియంత్రణకు చెట్లు కాపాడుకోవడమే ఏకైక మార్గమని పేర్కొన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై "నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద" అనే మాట ను దృష్టిలో పెట్టుకొని ఒక్కొకరు ఒక్కొక చెట్టును అమ్మ పేరు తో నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం పి ఓ వెంకటేశ్వర్లు,ఇ.సి పరుశరాములు, ఏవో రామ కృష్ణ, గ్రామస్తులు చౌకత్, తాజ్, బూరుగు రాజు,కిషోర్, అంగన్వాడీ టీచర్స్, పాఠశాల విద్యార్థులు, యాకమ్మ, దుర్గ లతా, మౌనిక, ఆశ కార్యకర్తలు మంజుల ,శోభ, ఎల్లమ్మ,, సిఏలు మమత, తబస్సుమ్, టి.ఏ లు దేవేందర్ శ్రీనివాస్ గారు, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పై పశువులను వదిలి పెట్టకూడదు ఇంటి దగ్గరే కట్టేసుకోండి ( యజమానులకు సూచన )

రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




రామకృష్ణాపూర్ పట్టణ%శీ% లోని పశువుల యజామానులను ఉద్దేశించి ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో చాలా ఏరియాల్లో ముఖ్యంగా రోడ్ల మీద మరియు ప్రధాన కూడలి లలో పశువులు (ఆవులు, గేదేలు) రోడ్ల మీద ఉండటం, అవి హఠత్తుగా వాహనాల మీదకు పాదాచారుల మీదకు పరుగెత్తుకు రావడం వలన ఉహించనీ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదల వలన మనుషులతో పాటుగా ఒక్కోసారి పశువులు కూడ ప్రమాదాల బారినపడుతున్నాయనీ, కోన్ని సందర్భాల్లో ఆస్తినష్టం ప్రాణనష్టం కూడ జరుగుతుందనీ ఎస్సై రాజశేఖర్ వివరించారు.ఈ సమస్యలకు పరిస్కార మార్గం చూపాలంటే పట్టణంలో గల పశువుల యజమానులు తప్పనిసరిగా తమ తమ (ఆవులు, గేదలను) రోడ్ల మీదకు రానివ్వకుండా, వాటినీ పశువుల కొట్టము లలో లేదా మీ ఇండ్లలో వాటికోసం ఏర్పాటు చేసిన ప్రదేశంలో జాగ్రత్తగా ఉంచుతూ వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కడియం శ్రీహరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

జూలై 8 ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:

హన్మకొండలో తమ స్వగృహం నందు అంగ రంగ వైభవంగా మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు కడియం శ్రీహరి కి కాంగ్రెస్ పార్టీ వేలేరు మండల మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, జుర్రు సంపత్, బొజ్జ సమ్మయ్య,మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, ఆరిఫ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు%ొ

## క్రాంతి నగర్ లో పలు రోడ్ల భూమి పూజ...

ప్రజా గొంతుక న్యూస్/కుత్బుల్లాపూర్ నియోజకవర్గం/బాచుపల్లి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని బాచుపల్లి క్రాంతి నగర్ కాలనీలో ఎన్నో ఏండ్ల నిరీక్షణ అనంతరం 25 లక్షల వ్యయంతో రోడ్ నెంబర్ 1,3,7 సీసీ రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలను హనుమంత్ రెడ్డి,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి,1వ డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి,క్రాంతి నగర్ కాలనీ వైస్ చైర్మన్ జీవీ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,1వడివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంజి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మారావు,క్రాంతి నగర్ కాలనీ వాసులు గంజి కోటేశ్వరరావు,గొల్ల నరసింహులు,రాఘవేందర్ రెడ్డి,జీవన్ రెడ్డి, బుగ్గారెడ్డి,రాజా సూర,కృష్ణవంశీ,శ్రీధర్,వంశి రెడ్డి,జగన్ రెడ్డి,అఖిల్,ఆకాష్,అన్వేష్ రెడ్డి , సాగర్ రెడ్డి,తోట హరిబాబు,కార్తీక్,కిషోర్,నరేష్ ,నవీన్,సతీష్, శ్రీనివాస్,అపర్ణ,రాణి,రమ,నందిని,సుగ్యాని,అంజలి తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు ఫ్రైడే డ్రైడే.

ప్రతీ మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే విధానం పాటించాలి.ఎంపీఓ. వెంకటేశ్వర్లు.మద్దూరు మండలం//ప్రజా గొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ) జులై08::

సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం మద్దూరు గ్రామంలో మంగళవారం రోజు డ్రైడే కార్యక్రమం ఎంపిఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిఓ మాట్లాడుతూ, గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇళ్ల వద్ద చెత్త నిలువలు ఉండరాదని, పనికిరాని వస్తువులు, పాడైపోయిన వస్తువులు ఉంచరాదని అన్నారు. వీటివల్ల దోమలు అధికమై విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయని, ఈ యొక్క విధానాన్ని ప్రతీ మంగళవారం మరియు శుక్రవారం రోజు తప్పకుండా అనుసరించి శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు, ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు, యాకమ్మ, దుర్గలత, మౌనిక, ఆశా కార్యకర్తలు మంజుల, ఎల్లమ్మ, శోభ,సి.ఎ లు మమత, తబాసమ్ ,వి.ఓ అధ్యక్షులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో జిల్లా విద్యాశాఖ అధికారి సమావేశం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 08:




మెదక్ జిల్లా. శివంపేట మండలం,పెద్ద గొట్టిముకుల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మరియు మండల విద్యాధికారి బుచ్చయ్య నాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమం తప్పకుండా బడికి పంపించాలని ప్రభుత్వం నిర్దేశించిన ఆశయాలను నెరవేర్చడానికి ఇప్పటినుంచి విద్యార్థులు కష్టపడాలని ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్య లభిస్తుందని ప్రభుత్వ ఉపాధ్యాయులను గ్రామస్తులు వినియోగించుకొని విద్యాపరంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. అదేవిధంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఉపాధ్యాయులకు కృషి చేస్తున్నారని ప్రవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నారని ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి ఆర్థికంగా నష్టపోవద్దని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దళితులపై దాడి చేసిన వారిపై అట్రాసిటీకేసులునమోదుచేయాలి

ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ.

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని బిజిలీపూర్ గ్రామంలో ఆకారణంగా దళితులపై దాడి చేసిన వ్యక్తులపై వెంటనే పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ డిమాండ్ చేశారు.ఇతర కులాల దాడిలో గాయపడిన దళితుల కుటుంబాలను ఆయన మంగళవారం పరామర్శించి, ఓదార్చారు. ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా బాధితులతో కలిసి చెట్లపల్లి యాదగిరి మాట్లాడుతూ ఈనెల 6న రాత్రి సమయంలో బిజిలీపూర్ గ్రామంలో మాదిగ కుటుంబాలను కులం పేరుతో దూషించడమే కాకుండా, మాదిగల ఆత్మగౌరవాన్ని కించపరిచే విదంగా మాట్లాడి ఆకారణంగా దాడి చేసిన వ్యక్తులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలని చూడకుండా రాత్రి పూట దళితులపై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.దళితులపై దాడి చేసిన వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేయకుంటే దళిత సంఘాలతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చెప్పడతామని ఆయన హెచ్చరించారు. బిజిలీపూర్ ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి ముక్క వినోద్ మాదిగ,మండల దండోరా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని యదాస్థానంలోఏర్పాటు చేయాలి

దళిత జాతీయ ఫ్రంట్ కార్య దర్శి శంకర్ ప్రజా గొంతుక (నర్సాపూర్ జులై 08)




డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని యదా స్థానంలో నే ఏర్పాటు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. మంగళ వారం నాడు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి అంబేద్కర్ విగ్రహం నర్సాపూర్ చౌరస్తాలో నే ఉండేది కాగా హైదరాబాద్ నుండి మెదక్ వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టడంలో భాగంగా అక్కడి విగ్రహాన్ని చిల్డ్రన్ పార్క్ కు తరలించడం జరిగింది కాబట్టి ప్రస్తుతం చిల్డ్రన్ పార్క్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి యదా స్థానంలో ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు.గత 20సంవత్సరాల కాలంగా అంబేద్కర్ విగ్రహం నర్సాపూర్ చౌరస్తాలో నే ఉండేది కాబట్టి ఇప్పటికీ అంబేద్కర్ చౌరస్తా గానే పిలువబడుతుంది. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు కడారి నాగరాజు,సంజీవ,రామచందర్,భిక్షపతి,అశోక్,శివ,భిక్షపతి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ సేవలు మరువలేనివి: దేప భాస్కర్ రెడ్డి

డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఘన నివాళి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ చిత్రలేఅవుట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ:-ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ నేతల్లో వైఎస్సార్ అగ్రగణ్యులు.మండు వేసవికైనా లెక్కచేయకుండా పాదయాత్ర చేసి రాష్ట్రానికి అభివృద్ధిని,కాంగ్రెస్ పార్టీకి తిరిగి అధికారాన్ని తీసుకొచ్చారు.ఆయన పేరు గుర్తుకు రాగానే మనకెదురవ్వేది పంచెకట్టు,అది ఆయన తెలుగు సంప్రదాయాల పట్ల ఉన్న గౌరవానికి నిలువెత్తు చిహ్నం.రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పటి నుంచీ పంచెకట్టును తన దైన డ్రెస్ కోడ్గా మార్చుకున్నారు.పేదల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన నేత ఆయన,అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా శీతల భవాని పండుగ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







మధిర మండలం వంగవీడు గ్రామంలో బంజారా సమాజం ఆధ్వర్యంలో శీతల భవాని పండుగ ను ఘనంగా నిర్వహించారు.తండా పెద్దలు మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యాలు సంగీతంతో పండుగ వాతావరణాన్ని మరింత రసవంతం చేశారు.ప్రకృతి ఆధారంగా జీవనం సాగిస్తున్న బంజారాల సాంస్కృతిక చిహ్నంగా శీతల భవాని పండుగ నిలుస్తోంది. సింధు నాగరికత నుంచి నేటి వరకు బంజారాల సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ప్రత్యేకమైన గౌరవాన్ని పొందుతున్నాయి. అడవి పశుసంపద ప్రకృతి వనరులపై ఆధారపడి తండాలుగా జీవనం కొనసాగిస్తూ తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ వస్తున్న బంజారాలు, ఈ పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తారు.శీతల భవాని పండుగను బంజారాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆషాఢ మాసంలో నే జరుపుతారు. ఇది బంజారాల సాంప్రదాయిక పండుగలలో ముఖ్యమైనదిగా గుర్తింపు పొందింది. తండాల సరిహద్దుల్లోని పొలిమేర కూడలి వద్ద శీతల భవాని ప్రతిష్టను ఏర్పాటు చేసి పురుషులు నంగారా వాయిద్యాలు వాయిస్తూ కోళ్లు మేకలతో మహిళలు యువతులు బోనాలతో ఆడుతూ పాడుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. లాప్సి పాయసం సమర్పించడం కోళ్లు, మేకలను బలి ఇవ్వడం వాటిని పశువులపై నుండి దాటించడం వంటి సంప్రదాయాలు ఈ పండుగ విశిష్టతను ప్రతిబింబిస్తాయి. ఇలా చేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పంటలు బాగా పండుతాయని బంజారాల నమ్మకం.గోడ్ల దాటుడు కూడా ఈ పండుగలో ఒక ప్రత్యేక ఆచారం. శీతల భవాని ఆలయం ఎదుట రోడ్డుపై చిన్న ఊతికట్టు (అంతస్తిరంగా కడతారు) వేసి గ్రామస్థులు తమ పశువులను ముఖ్యంగా ఆవులు గేదెలను ఆ ఊతికట్టు మీద నుండి దాటిస్తారు. దీని ద్వారా జంతువులు వ్యాధులను దూరం చేసుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని విశ్వసిస్తారు. ఇది బంజారాల పశుపోషణ సంస్కృతిలోని ఒక ప్రత్యేక ఆచారం.అంతేకాదు, బంజారాల వ్యవసాయ సీజన్లను దృష్టిలో ఉంచుకుని ఈ పండుగను చిన్న పుసల (చిన్న పంటల సీజన్) మరియు పెద్ద పుసల (పెద్ద పంటల సీజన్) మధ్యన నిర్వహిస్తారు. ముఖ్యంగా పెద్ద పుసల సీజన్ ప్రారంభానికి ముందు శీతల భవాని పూజలు చేస్తూ పంటలు సకాలంలో పండాలని వ్యాధులు రాకుండా ఉండాలని ప్రార్థిస్తారు.బంజారాలు శక్తి ఆరాధకులు. వీరి ఆరాధ్య దేవతలు ,1),తుల్జా భవాని ,2) ,మత్రాల్ 3) ,హింగళా 4) ,ధ్వాళాంగార్ 5) ,కంకాళి 6) ,మేరామా 7) ,శీతలా మాత. ఈ ఏడుగురు అక్క చెల్లెళ్ళు శక్తి స్వరూపాలు.అందరిలో చిన్నది,శీతలా భవాని. వీరికి రూపం లేదు. శీత్లా మాత అంటే "చల్లని తల్లి " . ఈమెను గోవులను రక్షించే దేవత గా బంజారా లు కొలుస్తారు.శీతల భవాని అమ్మవారు ప్రధానంగా జ్వరాలు, వ్యాధుల నివారణ దేవతగా బంజారాల సమాజంలో పూజింపబడుతారు. ఆమెను "జ్వరాల తల్లి"గా భావిస్తూ గ్రామ ప్రజలు కలరా మలేరియా విరేచనాలు విషజ్వరాల నుంచి కాపాడాలని భక్తిపూర్వకంగా ప్రార్థిస్తారు. శాంతి ఆరోగ్యానికి బలిలు సమర్పించడం బంజారాల ప్రత్యేక ఆచారం.ఈ కార్యక్రమంలో తండా నాయక్ కార్బారి తండా పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగవీడు తండా పెద్దలు మాట్లాడుతూ"మన సాంప్రదాయాలను ఆచారాలను యువతకు పరిచయం చేయడం కోసం ఈ పండుగలకు పెద్దపీట వేస్తున్నాం. ఇది బంజారాల ఐక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు. శీతల భవాని పండుగను జరుపుకుంటున్న యావత్ ప్రపంచంలోని బంజారాలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 09 జులై 2025

# గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నాం..

ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఫ్రీ ఇసుక అందిస్తున్నాం. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







సుల్తానాబాద్ మండలంలోని కందునూరిపల్లి, నారాయణపూర్, కొదురుపాక, దేవునిపల్లి గ్రామాల్లో మంగళవారం సిసి రోడ్లు, డ్రైనేజీలు, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, బోర్ వెల్ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తదుపరి సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసిన అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేస్తున్నామని ప్రతి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని అందులో భాగంగా నేడు కందునూరిపల్లి గ్రామంలో 56 లక్షల రూపాయల సిసి రోడ్లు డ్రైనేజీలు నారాయణపూర్ గ్రామంలో 37 లక్షల 50 వేల సిసి రోడ్ డ్రైనేజీలు 25 ఇందిరమ్మ గృహాల మంజూరు కొదురుపాక గ్రామంలో 26 లక్షల రూపాయలతో హెల్త్ సెంటర్ దేవునిపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు కమ్యూనిటీ హాల్ బోర్ వెల్ నిర్మాణాలు చేపట్టామని అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామని గత పది సంవత్సరాలు రేషన్ కార్డ్ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపాన గత ప్రభుత్వం పోలేదని ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 31 కోట్ల రూపాయల బోనస్ ను అందించిన ఘనత తమదేనని పేర్కొన్నారు. 29 రాష్ట్రాలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నిరు పేదలందరికీ సన్న బియ్యం అందించి మూడు పూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 80% పై చిలుకు మందికి కరెంట్ బిల్లు ఉచితంగా వస్తుందని అన్నారు గత పాలకులు దళిత కాలనీలను చీకటిమయం చేసి వారు, కారు చీకట్లో మగ్గేలా పాలనను కొనసాగించారని ముక్కు పిండి కరెంట్ బిల్లులు బస్సులు చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇచ్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఫ్రీ బస్సు ను మహిళలకు అందిస్తున్నామని రైతు భరోసాను ఇచ్చామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని నియోజకవర్గంలో గతంలో ఇసుకను అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు. సంవత్సర నర కాలం పూర్తయిందని ఇంకా మూడున్నర సంవత్సరాల కాలం మిగిలి ఉందని ఇచ్చిన హామీలను అన్నింటిని దశలవారీగా అమలు పరస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రేషన్ కార్డుల ఇందిరమ్మ గృహాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, పంచాయతీ రాజ్ ఏ.ఈ, మరియు మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# పెంచిన పెన్షన్ 6వేలు వెంటనే ఇవ్వాలి

స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలి ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డి ఇండియా నర్సంపేట డివిజన్ అధ్యక్షులు భూక్య రాజు ఆధ్వర్యంలో ఆర్ డి ఓ ఉమా రాణి కి మెమోరండం ఇచ్చారు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నర్సంపేట డివిజన్ అధ్యక్షులు భూక్యా రాజు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు పాల్గొని నర్సంపేట ఆర్డీవో ఆర్ డి ఓ కి నర్సంపేట డివిజన్ లో వికలాంగుల పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు,సబ్సిడీ రుణాలు తదితర సమస్యల పరిష్కారంకై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు పాల్గొని మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ లో పింఛన్ల కోసం వికలాంగులు దరఖాస్తు చేసుకున్న క్రొత్త పింఛన్లు రాక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలని తెలియజేయడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6వేలకు వెంటనే పెంచి అమలు చేయాలని అన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది అని తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమం లోదుగ్గొండి మండల్ అధ్యక్షులు చింత కుమారస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైయస్ఆర్

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నిరుపేద గుండెల్లో చిరస్మరణీయుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చిరస్థాయిగా పేద ప్రజల గుండెల్లో వైయస్సార్ నిలిచారని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి పురస్కరించుకొని నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ గారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజా సంక్షేమమే నిదానంగా ప్రభుత్వం నడవాలని ఎన్నో పథకాలు, ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజ్ రియింబర్స్ మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, పావలా వడ్డీకే రుణాలు, వడ్డీ లేని రుణాలు, జలయజ్ఞంతో, సహా ఎన్నో గొప్ప పథకాలను తీసుకువచ్చి పథకాల అమల్లో దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు, తన పాదయాత్రతో 2004, 2009, వరుసగా రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చిన గొప్ప నేత దిగంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారుఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల సాంబయ్య,వార్డు నాయకులు యూత్ మహిళ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





బోనకల్ మండలం ముష్టి కుంట్ల గోవిందపురం ఎల్ గ్రామాలలో బోనకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇరుగు జానేసు ముష్టికుంట్ల గ్రామ అధ్యక్షుడు ఎస్కే షరీఫ్ మండల నాయకులు మర్రి ప్రేమ్ కుమార్ ఎస్కే నభి సాహెబ్ మంద నాగరాజు రెహమాన్ బాలశివరీ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి ఆ మహనీయుడు పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాట ఇస్తే సప్త సముద్రాల దాటిన నెరవేర్చగల నేర్పరిపరితనం ఆ మంచి మనిషి సొంతం రైతన్నలకు సాటి రైతుగా అవ్వ తాతలకు కొడుకుగా అక్కాచెల్లెళ్లకు అన్నగా అన్నాదమ్ములకు సోదరుడిగా ఆయన చూపే ప్రేమ అజరామరం నీ పాలనలో పేద ధనిక వర్గాల తేడా లేకుండా ప్రతి గడప లబ్ధి పొంది ఆ రూపం ప్రజల గుండెలలో ప్రజలం ఒక్క రూపాయికి వైద్యం చేసిన మహనీయుడు ఆరోగ్యశ్రీ మహాదాత రాజశేఖర్ రెడ్డి పిల్లల చదువులకు ఫీజు రీయిమెంట్ చేసిన మహా నాయకుడు రైతులకు ఏకధాటిగా రుణమాఫీ చేసిన రైతుబంధువుడు ఇలా చెప్పుకుంటూ పోతే అలాంటి మహనీయుడు చనిపోయిన ప్రజల గుండెలలో స్థిరస్థాయిగా నిలిచిన నాయకుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆయన వేడుకలు ఘనంగా జరిగాయి.

# వైఎస్సార్ సేవలు మరువలేనివి ఆవుల యాదయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని నాగారం గ్రామపంచాయతీ చిత్రలేఅవుట్‌లో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవుల యాదయ్య మాట్లాడుతూ:-ప్రజాసేవకు తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ నాయకుల్లో వైఎస్సార్ అగ్రగణ్యుడు అని కొనియాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించిన ధీశాలి ఆయనేనని,కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో ఆయన పాత్ర మరువలేనిదని చెప్పారు. పంచె కట్టే ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,డబ్బిగూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్,మాణిక్యమగూడ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు బొడ్డుమని దావీదు,కమ్మరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ విజేత,సంక్షేమ ప్రదాత

దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో...మహానాయకుడికి మా ఘన నివాళులు...ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ శమంత ప్రభాకర్ రెడ్డి మండల్ కోఆర్డినేటర్ అఫ్జల్ బేగ్. బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్. మాజీ వార్డు సభ్యులు గుంద్ర సుధాకర్ రెడ్డి. సురసాని రాంరెడ్డి. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప్రశాంత్. పుష్ప దర్శన్. మాజీ ఎంపిటిసి సరికొండ పాండు. మండల్ మైనార్టీ సీనియర్ నాయకులు మోహిన్. మండల్ వైస్ ప్రెసిడెంట్ అజీజ్. సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి పాండురంగారెడ్డి, పాండు గౌడ్, వరికుప్పల బాబు, శ్రీనివాస్ గౌడ్,నవీన్ కుమార్ ఫయాజు,మోటెరమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు పెరమల శేఖర్, గాదె కుమార్, యాదగిరి,పాముల కృష్ణ,ఎడ్ల కృష్ణ, జగదీష్ కురుమ. చిందం శ్రీకాంత్,నయ్యుము, తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 8 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలస్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు నేడు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం అయినది. ఇట్టి సమావేశంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి.సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వం పై జాం ఫౌండేషన్, ఏక్ స్టెప్ ఫౌండేష న్ ,ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ వల్లా, ప్రజ్వల మొదలగు ఆరు రకాల సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని విద్యార్థులకు డిజిటల్ విద్య అందించడం జరుగుతుం దని తెలిపారు. అదేవిధంగా ఎడ్యుకేట్ గర్ల్స్ కార్యక్రమంలో భాగంగా డ్రాప్ అవుట్ అయిన విద్యార్థిని విద్యార్థులను ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకోటానికి అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని బడిబయట 14 సంవత్సరాలు దాటిన విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించు కోవాల్సిందిగా తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని అదేవిధంగా ఇంటిదగ్గర వారి చదువుపట్ల శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రాబోయే భవిష్యత్తులో జీవన ఉపాధి కోసం ఖర్జూర మొక్కలు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండలం కేంద్రంలోని గీత కార్మికుల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న గీత కార్మికులకు రాబోయే భవిష్యత్తులో జీవన ఉపాధి కోసం ఖర్జూర మొక్కలు పెట్టడం వల్ల గీత కార్మికులకు ఉపాధి కోసం ఆలోచించి మన శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు మొక్కలు తెప్పించారు వారికి మా గీత కార్మిక సంఘం తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ,మొక్కలు నాటే కార్యక్రమంలో మంగళవారం ఎక్సైజ్ ఎస్ఐ చిరంజీవి నిర్వహించిన, కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి వద్ద ఖర్జూర చెట్లు నాటిన గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్, ఉపాధ్యక్షుడు ముంజాల మహేందర్ గౌడ్, డైరెక్టర్స్ చింతల పరశురాం గౌడ్, పచ్చిమట్ల స్వామి గౌడ్, గట్టు అనిల్ గౌడ్, పోతుగంటి వెంకటేష్ గౌడ్, మరియు యూత్ సభ్యులు భూసారపు రాకేష్ గౌడ్, మార్క చందు గౌడ్, ఆమడగొని కుమార్ గౌడ్, కాసారపు రాజు గౌడ్, ఆమడగొని అజయ్ గౌడ్, పోతుగంటి అజయ్ గౌడ్, పాల్గొన్నారు.



# లిల్లీపూర్ గ్రామంలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో:మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య,

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లిల్లీపూర్ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా డా.వైఎస్సార్ కి దుబ్బచెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం బాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య,విజయ్ రెడ్డి, సంజీవరెడ్డి,సుధాకర్,రాజు,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లూరి రాజు,బొల్లు కుమార్ యాదవ్,పాపయ్య మరియు అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మెలో పాల్గొనడం ఎందుకు?

ప్రజా గొంతుక న్యూస్ జూలై 8/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, సింగరేణి మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులను ఉద్దేశించి జూలై 9, 2025న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనవద్దని పిలుపునిచ్చారు. ఈరోజు జరిగిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన కార్మికులకు పలు విషయాలను తెలియజేశారు.సమ్మెలో పాల్గొనడం ఎందుకు అనవసరం?జి.ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, కొన్ని కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా వివిధ డిమాండ్లతో సమ్మెకు పిలుపునిచ్చాయని, అయితే ఈ డిమాండ్లలో చాలా వరకు సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావని స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఈ డిమాండ్లను సింగరేణి యాజమాన్యం తీర్చగలవి కూడా కావని ఆయన అన్నారు. సింగరేణి సంస్థ పరిధిలోని ఏ సమస్యలైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని, కాబట్టి కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం లేదని జి.ఎం. నొక్కి చెప్పారు.ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాల్సిన ఆవశ్యకతఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్‌బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని జనరల్ మేనేజర్ గుర్తు చేశారు. జూలై, ఆగస్టు నెలల్లో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ మైన్‌లలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందని తెలిసిందేనని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ప్రతిరోజూ సాధించే ఉత్పత్తి లక్ష్యసాధనకు ఎంతో తోడ్పడుతుందని ఆయన వివరించారు.నిరంతరాయ విద్యుత్ సరఫరాకు బొగ్గు అత్యవసరమని, అందువల్ల తమ ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో కృషి చేస్తూ, జూలై 9న సమ్మెలో పాల్గొనకుండా విధులకు హాజరు కావాలని ఎం. షాలేం రాజు సింగరేణి కార్మికులకు విజ్ఞప్తి చేశారు.




# మహిళలందరినీ ఆర్థికంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం..

ఇందిరా మహిళా శక్తి సంబరాలు, ఏపీఎం దేవేందర్..
ప్రజా గొంతుక (హత్నూర జులై 08)

మహిళలందరినీ ఆర్థికంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపిఎం దేవేందర్ అన్నారు మంగళవారంహత్నూర మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో మండల సమాఖ్య సంఘాల అధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ముందుగా మహిళలందరూ మండల మహిళ సమాఖ్య కార్యాలయం ముందు రంగురంగుల ముగ్గులు, వేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏపీఎం దేవేందర్, మాట్లాడుతూ, రాబోయే సంవత్సరానికి సాధించబోయే అంశాలపై ప్రణాళికను ఏర్పాటు చేసుకున్నారు, మహిళా సంఘాల్లో లేనట్టి వంటి మహిళలను మహిళా సంఘాలలో వారి పేర్లను నమోదు చేయాలన్నారు, గ్రామాల్లో ఉన్న 60 సంవత్సరాలు నిండిన వృద్ధుల సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు, మండల సమాఖ్య ఆధ్వర్యంలో బస్సులు కొనుగోలు చేసే ఆర్టీసీకి అద్దెకు పెట్టించి ఆదాయం వచ్చే విధంగా చూడాలన్నారు. మహిళలు ను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ అధ్యక్షురాలు, కార్యదర్శులు. సీసీలు, మహేష్, కృష్ణయ్య, నాగరాణి, పద్మ వేణి, కల్పన, సావిత్రి, అకౌంటెంట్ నాగమణి, అన్ని గ్రామాల సంఘాల అధ్యక్షురాలు, వివోఏ, లు లో తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగిరావాలి

సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపుతున్నాం
సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



ప్రజా గొంతుక న్యూస్ జులై 8 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను తక్కట్టుపెడుతున్న కేంద్రం తీరుకు నిరసనగా బుధవారం నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగి రావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక 'శేషగిరిభవన్'లో అయన మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కులపై దాడికి పాల్పడోతోందని, ప్రజాస్వామ్య, రాజ్యంగ హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కేంద్రం తీసుకువస్తున్న సంస్కరణలు, చట్టాలు దోపిడీ వర్గాలకు మేలుచేసే విధంగా ఉన్నాయని, కార్మికులు, ప్రజలకోసం కాకుండా కార్పొరేట్ సంస్థలకోసమే పనిచేస్తున్నదని ఆరోపించారు. పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చేందుకు కేంద్రం కుట్రచేస్తోందని, విమర్శించారు. ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలం చెందడంతో పేద, సామాన్య ప్రజలు రెండుపూటలా తినలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సమ్మె విజయవంతంకోసం జిల్లా వ్యాపితంగా సిపిఐ శ్రేణులు, అనుబంధ కార్మిక, ప్రజాసంఘాలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాల ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్న కేంద్రానికి సార్వత్రిక సమ్మె గుణపాఠం కావాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని, ప్రజలు, వ్యాపారవర్గాలు సమ్మెకు సహకరించాలని సాబీర్ పాషా కోరారు.

# మీసేవద్వారావచ్చేఅన్నిధర్యాప్తులనువెంటనేపరిష్కరించాలి

ప్రజా గొంతుక మేడ్చల్-మల్కాజి గిరి



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా ఆన్ లైన్ ద్వారా భూభారతి లో వచ్చిన దరఖాస్తులను, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మేడ్చల్ తహసీల్దారును ఆదేశించారు.మంగళవారం జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మేడ్చల్ ఎంఆర్ఓ కార్యాలయంలో భూభారతి, రెవెన్యూ సదుస్సులు, మీ సేవా సర్టిఫికెట్ల జారీ వంటి అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ.... రెవెన్యూ సదుస్సులలో తీసుకున్న దరఖాస్తులు, ఆన్ లైన్ ద్వారా భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, అందులో ఎన్ని పరిష్కరించారని ఎంఆర్ఓను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో అవసరమైతే క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిర్వహించాలని అదనపు కలెక్టరు సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి ఎంఆర్ఓ ను అదనపు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. మీ సేవ ద్వారా జారీ చేసే సర్టిఫికెట్ల గురించి ఆరా తీస్తూ, సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించి ధృవీకరణలు జారీ చేయాలన్నారు. కార్యాలయ ఫైళ్లను అదనపు కలెక్టరు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంఆర్ఓ భూపాల్, ఎంఆర్ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగావైఎస్ఆర్76వ జయంతి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై:08



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ హాలియా పట్టణంలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సలహాదారు పిల్లి ఆంజనేయులు, మాజి ఉప సర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మజహార్ మొయినుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొర్ల ఈదయ్య,నియోజకవర్గ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్, నకిరేకంటి సైదులు మాదిగ,సంద్ర వెంకటయ్య, మేకల నాగిరెడ్డి, వద్దిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నల్గొండ జిల్లా కలెక్టర్ నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ:

నాంపల్లి పి హెచ్ సి వైద్య అధికారికి జిల్లా కలెక్టర్ అభినందనలు.
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):




నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలో రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించడం పట్ల నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ భవాని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. అంతేకాక రోగులకు వారి సహాయకులకు బంధువులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తుండడం పట్ల ఆమె అభినందించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు సిబ్బంది ఇలాగే మంచి వైద్య సేవలు అందించాలని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు డాక్టర్లు రోగులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవానితో ఆమె మాట్లాడి గత నెలలో ఎన్ని కాన్పులు చేశారని, డాక్టర్ను అడగగా రెండు కాన్పులు చేసినట్లు డాక్టర్ తెలిపారు .ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు .మంగళవారం డాక్టర్ భవాని రోగులకు ఆరోగ్య ,విద్యపై అవగాహన కల్పిస్తుండగా రోగులతో పాటు వారి బంధువులు కూడా ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావడం పట్ల డాక్టర్ భవానిని కలెక్టర్ అభినందించారు.



# షాపూర్ నగర్ లో వై ఎస్ఆర్జయంతివేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లోమంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ఆధ్వర్యంలో డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి షాపూర్ నగర్ చౌరస్తా వరకు కాలినడకన బయలుదేరి.. దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... వై ఎస్ రాజశేఖర్ రెడ్డి సుపరిపాలన,అభివృద్ధి, రజనీతిగ్నమైన ఆలోచనలు ఎప్పటికి మర్చిపోలేనివాన్నారు.. వై ఎస్ ఆర్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళ సంఘాల అభివృద్ధికి పావలా వడ్డీకే రుణాలు అందించారాని గుర్తుశారు.ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ, 108,104 అలాగే విద్యార్థుల భవిషత్తు దృష్ట్యా ఫీజు రియంబర్స్మెంట్ ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి చాలా కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ సంఘాల నాయకురాలు, యువజన సంఘాల నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళు లర్పించిన.. పారిజాత నరసింహారెడ్డి

రంగారెడ్డి జిల్లా మాజీ మేయర్ చిరిగింత పారిజాత నర్సింహారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జెల్ పల్లి లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ పరిధిలోని అల్మాస్ గూడ వైఎస్ఆర్ పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. 108, ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో పథకాల రూపకల్పన చేసి పేద ప్రజలకు సేవ చేసిన ఘనత ఆ మహనీయుడు డా. వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ కీ నివాళు లర్పించిన సుగుణ రెడ్డి

మహేశ్వరం నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ సుగుణ రెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మందమాల్లమ్మ చౌ రస్తా లో దివంగత మాజీ ముఖ్య మంత్రిస్వర్గీయ డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి జేయంతి సందర్బంగా అ మహనీయునికి గణనివాళ్లు అర్పించిన టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి మరియు కాంటెస్టెడ్ కార్పొరేటర్ లు సోమా భూపాల్ రెడ్డి, తెలంగాణరాష్ట్ర యూత కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, గుమ్మల్ల,రవీందర్ రెడ్డి అరుణ,అలె శ్రీనివాస్, మహిళా విభాగం బి బ్లాక్ ప్రెసిడెంట్, భవన%శీ% పద్మారెడ్డి మహిళా విభాగం మహేశ్వర%శీ% నియోజకవర్గం జనరల్ సెక్రటరీ సుగుణమ్మ, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుక, చారి,రవీందర్, తదితరులు పాల్గొన్నారు

# ఓదెల ఐకెపిలో మహిళా శక్తి సంబరాలు..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం






ఓదెల మండలంలోని మల్లికార్జున మండల సమైక్య ఐకెపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరా మహిళా శక్తి సంబరాలను మంగళవారం రాష్ట్రంలోని అన్ని మండలాలలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంబరాలను జరుపుకోవాలని తెలియజేయగా అన్ని మండల సమైక్య కార్యాలయంలో సంబరాలలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు అమ్మ ఆదర్శ పాఠశాలలు ఇన్సూరెన్సులు పెట్రోల్ బంకులు సోలార్ ప్లాంట్లు సంస్థ గత నిర్మాణం మార్కెట్ సెంటర్లు నిర్వహణ మహిళలను చైతన్య పరచడానికి శిక్షణలు మొదలగునవి సంబరాలలో మహిళలందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సంజీవ్, ఏపీఎం లతా మంగేశ్వరి ,మండల సమైక్య అధ్యక్షురాలు ఆలేటి స్వప్న సీసీలు మారెళ్ళ శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, విజయ,రాజకుమారి,అకౌంటెంట్ భవాని,ఆపరేటర్ పవన్ కుమార్, అటెండర్ రామయ్యలతోపాటు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాలు వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ ఘనత వైయస్సార్ దే.

ఘనంగా మహానేత వైయస్సార్ జన్మదిన వేడుకలు ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు ఉచిత వైద్యం అందించిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దే అని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినిల్ అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు వీరమాచినేని వినీల్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి పరిపాలన సువర్ణ యుగమని కొనియాడారు. రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంటు,విద్యార్థులకు ఫీజు ఫీజు రియంబర్స్మెంట్ మహిళలకు సున్నా వడ్డీ కి రుణాలు, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ 108, 104 సేవలు వంటి సేవలు అందించి రాష్ట్రంలో సువర్ణపాలన అందించారని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలుకు అనుగుణంగా తెలంగాణలో నేటి కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతుందని ప్రజాపాలన పేరుతో మరొక్క మారు వైయస్సార్ సువర్ణ యోగాన్ని మన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి తీసుకువస్తుందని అన్నారు. అనంతరం సేవా కార్యక్రమాలలో భాగంగా ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మోటుపల్లి నటరాజ స్వామి, జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కను బుద్ధి దేవ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీరపు అప్పల రెడ్డి, మాజీ సర్పంచ్ శివరామకృష్ణ,మద్ది రామి రెడ్డి, సందీప్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గంట్ల ప్రశాంతి , బుర్రి లావణ్య, కారం నవీన్, జనరల్ సెక్రెటరీ కుంజా వినోద్ నాయకులు కాకా రాజు,పూణెం శ్రీను, వర్ష ప్రసాద్, వీరభద్రం, తిరుపతి సోషల్ మీడియా ఇంచార్జి వాసం రామ్ కుమార్ ఆకుల సతీష్, దాసుపల్లి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# కొండూరుగ్రామంలోవిద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మర్రిగూడ మండలం కొండూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన కుంభం దామోదర్ రెడ్డి బ్యాగులు, రాత పుస్తకాలు వితంత్ర వస్తువులు అందజేయడం జరిగింది. మర్రిగూడ మండల ఎంఈఓ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దాతలు ఇచ్చే విద్యా సామాగ్రిని సద్వినియోగం చేసుకొని విద్యలో ముందుకు సాగాలని విద్యార్థులకు ఎంఈఓ శ్రీనివాస్ సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉమాదేవి గ్రామస్తులు దాతను కుంభం దామోదర్ రెడ్డిని అభినందించారు.

# మీకు అండగా నేనుంటాచిక్కిరి శ్రీకాంత్

శ్రీ శారద ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ని సందర్శించిన.. చిక్కిరి శ్రీకాంత్
టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.. చిక్కిరి శ్రీకాంత్
ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మహేశ్వరం మండల కేంద్రంలో.. టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు, వ్యవస్థాపకులు, ఆదేశాల మేరకు ఉన్నటువంటి శ్రీ శారద ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నీ సందర్శించిన.. టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ సందర్శించి. విద్యార్థిని విద్యార్థులతో ల్యాబ్ టెక్నీషియన్స్, నర్సింగ్ కోర్స్, కంప్యూటర్ మరియు సైన్స్, ఏ విధంగా నడుస్తున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది శ్రీ శారద ఒకేషనల్ జూనియర్ కాలేజ్ , కరస్పాండెంట్ :- పి శివకుమార్ మొట్టమొదటిసారిగా కాలేజీకి విచ్చేసిన సందర్భంగా.. విద్యార్థులతో పాటు పి శివకుమార్ చిక్కిరి శ్రీకాంత్ ని ఘనంగా సన్మానించడం జరిగింది

# నూతన సీవరేజ్ పైప్ లైన్ పరిశీలిస్తున్న కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జులై 8,





రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 10 వ బ్లాక్ లో నూతనంగా వేసిన సీవరేజ్ పైప్ లైన్ లో భాగంగా పలు చోట్ల సరిపోయే మాన్హోల్ వెయ్యలేరు అని స్థానికుల వినతమేరకు ఈరోజు జలమండలి అధికారులతో కలిసి పర్యటించి,స్థానికుల సమస్యలు పరిష్కరించాలి అని అలాగే త్వరలోనే రోడ్ పనులు ప్రారంభం కానున్నాయి అని,అందరు త్వరత్వరగా తమతమ ఇంటర్నల్ లైన్ లు నూతనంగా వేసిన కొత్త పైప్ లైన్ లో కలుపుకోవాలి అని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు.వారితో స్థానికులు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# శరవేగంగా పాఠశాల ప్రహరీ గోడ పనులు.

పిల్లుట్ల గ్రామం అభివృద్ధి పథంలో మరో అడుగు. గ్రామ అభివృద్ధి ధ్యేయమంటున్నా యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 08:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలోని ప్రజల చిరకాల ఆకాంక్ష జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ కొన్ని దశాబ్దాలుగా ఎంతోమంది నాయకులు మాటలు చెబుతూ మాటలకి పరిమితమై ప్రహరీ గోడ మాత్రం నిర్మించలేకపోయారు.దీనిపై ఎంతో శ్రద్ధ తీసుకొని 2025 జనవరి 26 తేదీన పిల్లుట్ల గ్రామంలోని ప్రజలకు మరియు విద్యార్థినీ విద్యార్థులకు మన చిరకాల కోరిక అయినటువంటి పాఠశాల ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేసి పనులు అయ్యేలా చేస్తామని మాట ఇచ్చిన పిల్లుట్ల యువనాయకులు బొమ్మిడాల శంకర్, బుర్ర మురళి గౌడ్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం 5 నెలల్లోనే ప్రహరీ గోడ కోసం 30 లక్షల రూపాయలు వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పెద్దలు దామోదర్ రాజనర్సింహా గారి ప్రత్యేక నిధుల నుండి నిధులు మంజూరు చేయడం జరిగింది.దీనికోసం కృషి చేసినటువంటి టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల సీనియర్ నాయకులు నవీన్ గుప్తా గారికి పిల్లుట్ల గ్రామ తరపున ప్రత్యేక ధన్యవాదములు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సహకరించండి అభివృద్ధిని అడ్డుకోవడం సరి అయింది కాదు, వివిధ పార్టీల నాయకులు గ్రామ అభివృద్ధిలో పాల్గొని పోటీ పడండి అని గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ అన్నారు.ఇందులో భాగంగానే మొదటి విడుదలు 10 లక్షల రూపాయలు ప్రొసీడింగ్ రావడం జరిగింది. జరుగుతున్నటువంటి పనులను పరిశీలించిన సీనియర్ నాయకులు బొమ్మిడాల శంకర్ , బుర్ర మురళి గౌడ్ ,ఆంజనేయులు గౌడ్ , సంద్ర సుదర్శన్ , మహమ్మద్ వాహిద్ ,దాసరి ఎల్లయ్య ,మంగళి బిక్షపతి , పెద్దపులి సతీష్ ,కమ్మరి వినయ్ , మస్కూరి కన్నయ్య, శివశంకర్, సంద్ర విష్ణు, వినయ్ గౌడ్, మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు ఉన్నారు.

# ప్రగల్లపల్లి లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించాలి

బీఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్ ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:




ప్రగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా దుమ్ముగూడెం మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి, తాలిపేరు ప్రధాన కాలువకు మరమ్మత్తులు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చిన్నబండిరేవు గ్రామంలో గల సీనియర్ నాయకులు వాసురాజు ఇంటి వద్ద నిర్వహించిన చర్ల, దుమ్ముగూడెం మండలాల. ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. పంట కాలువలు పట్టింపుకు నోచుకోవడం లేదన్నారు. మరమ్మత్తులకు గురైన అధికారులలో చలనం లేదన్నారు. అభివృద్ధి పేరుతో లక్షలాది నిధులు దుర్వినియోగం అయ్యాయని, వాటిపై విచారణ చేపట్టాలన్నారు. గత ప్రభుత్వం హయాంలో వ్యవసాయం అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. తాలిపేరు కాలువ బలహీనంగా ఉన్నా కూడా అటువైపు చూసే నాధుడే లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పట్టింపు కూడా లేదన్నారు. తాలిపేరు ప్రాజెక్టు అభివృద్ధి కొరకు, ప్రగలపల్లి లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించాలనే డిమాండ్లతో ఈ నెల 11వ తేదీన. బీఆర్ఎస్ పార్టీ మహాధర్నా చేపడుతుందన్నారు. ఈ మహాధర్నాలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్య అతిధులుగా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసు బాబు, కొత్తూరి సీతారామారావు, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, మండల కన్వీనర్ రాముడు, మండల కో కన్వీనర్ జానీ పాషా, సొసైటీ డైరెక్టర్లు పూర్ణయ్య, వెంకటరావు, నాయకులు శీను, లంకా శివ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట :నెమలి అనిల్ కుమార్

ఉప్పల్ /ప్రజా గుంతక ప్రతినిధి

మల్లాపూర్ డివిజన్ సింగం చెరువు తండాకు ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల శాంక్షన్ చేసినందుకు కృతజ్ఞతలు.మల్లాపూర్ డివిజన్ లి%ాు% సెల్ అధ్యక్షులు హజ్మీరా మహేష్ నాయక్ లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ కృతజ్ఞతా కార్యక్రమానికి లిగ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి ముఖ్యమంత్రి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రియతమ లిముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ,ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డి అభినందనలు తెలియజేసారు,ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి ,%ఎ.ా%.ప్రకాష్ రెడ్డి %ఎ%.శ్రీనివాస్ ,సునీల్ ,సంతోష్ ,రేవంత్ ,జూపల్లి రాజేష్ తండా అసోసియేషన్ సభ్యులు బాలు నాయక్,నరేష్ నాయక్,దాము నాయక్,జీతూ నాయక్,వినోద్ నాయక్,శేఖర్ నాయక్,పవన్ నాయక్,వెంకట్ నాయక్,లింగ నాయక్,సాగర్ నాయక్, మహిళలు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేద్దాం

## కప్పాటి పాండురంగా రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే ముఖ్యలక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తుక్కుగూడ మున్సిపాలిటీ సంస్థాగత ఎన్నికల సమన్వయకర్త, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కెఎల్ఆర్ ఆదేశాల మేరకు మహిళలు, యువతకు పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ,వార్డు కమిటీలు,అనుబంధ విభాగాలు,ఇందిరమ్మ కమిటీలు వంటి శ్రేణుల నియామకాన్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు.పార్టీ కోసం శ్రమించిన వారికి ప్రాధాన్యత ఇస్తామని,వారికి గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు.గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న ఆర్థిక విధ్వంసం,అవినీతి,ప్రజా ధన దోపిడీ వంటి అంశాలను బహిరంగపరచడమే కాకుండా,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చక్కగా తెలియజేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.ముఖ్యంగా గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య పథకాలు:మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ సేవలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంపు,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,రేషన్ కార్డుల పంపిణీ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రూ. 500కే వంట గ్యాస్,రైతుల రుణమాఫీ,రైతు భరోసా,బీసీ కుల గణన,ఎస్సీ వర్గీకరణ,ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్సీద్వారా నోటిఫికేషన్లు,మహిళా సంఘాల కోసం ప్రత్యేక తోడ్పాటులు,ఈ సమావేశంలో మున్సిపాలిటీ మాజీ వైస్‌ఛైర్మన్ భవాని వెంకట్ రెడ్డి,రాష్ట్ర నాయకులు జానకిరాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివగల్ల,యాదయ్య,బోద పాండురంగా రెడ్డి,కోటగళ్ల రాజ్ కుమార్,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమంతా,బాస్కర్ రెడ్డి,ఎలగొండి పద్మ,మాజీ కౌన్సిలర్ కొండల్ యాదవ్,నాగిల్ల శేఖర్, శేకర్ రెడ్డి, శ్రీదర్ గౌడ్,మజర్ బాయి,అబ్దుల్ రహూఫ్, రవికుమార్,ఫైజల్ ఖాద్రీ,కప్పల రాజ్,అస్మా, అనీస్, నసీమ్,షెహానాజ్, సారా,బాదర్ ఉన్నీస,షకీర, హసీయ,ఫరీదా,కతీజ,అమ్జద్,నవీన్ గౌడ్,నియాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డిరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్,తుక్కుగూడ మున్సిపాలిటీ పార్టీ సంస్థాగత ఎన్నికల సమన్వయకర్త

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లోపించిన పారిశుధ్యం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూలై 08:





మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పడకేసిన పారిశుద్ధ్యం, ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పే వైద్యులే, ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతంలో చెత్తాచెదారాలు దర్శనమిస్తున్నాయి. ప్రజలకు అనునిత్యం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు రోగాలపై అవగాహన కల్పిస్తూ, ఇంటి చుట్టూ, మన పరిసర ప్రాంతాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవడంతో రోగాల బారిన పడకుండా ఉంటామని చెప్పే వైద్యులే, ఆరోగ్య కేంద్రంలోని పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారం, పిచ్చి గడ్డి మొక్కలతో నిండిపోతున్నాయి. చెత్తాచెదారాలను చూసిన ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. జిల్లా ఆరోగ్య కేంద్ర ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలు కోరుకుంటున్నారు.




# విద్యార్థులకు టై,బెల్టులుఅందజేత

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బీజేపీ మండల ఉప అధ్యక్షులు కొండా అంజిలయ్య ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ చేతులమీదగా పాఠశాల విద్యార్థులకు (టై )(బెల్ట్ ) అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగ చదువుకొని జీవితంలో స్థిరపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షులు గాదె మహిపాల్,మరియు బీజేపీ సీనియర్ నాయకులు బీమన్న,రాజు,చెల్లాపూర్ గ్రామ పెద్దలు పార్వతపురం కృష్ణయ్య, పార్వతపురం వెంకటయ్య, మరియు బీజేపీ కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్,ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.




# జాతీయ ఫైలేరియా నులిపురుగులు నిర్మూలన అవగాహన సదస్సు,

ప్రజా గొంతుక న్యూస్ పెట్టింది రామచంద్రాపురం జులై 8,

రామచంద్రాపురం డివిజన్ మయూరి నగర్ కాలనీ లో ఉన్న మండల్ తహసీల్దార్ కార్యాలయంలో రామచంద్రపురం ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ కల్పన మరియు వారి హెల్త్ డిపార్ట్మెంట్ సభ్యులు ఏర్పాటు చేసిన మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ లో ఎంఆర్ఓ సంగ్రామ్ రెడ్డి,డిప్యూటీ కమీషనర్ సురేష్,జిహెచ్ఎంసి ఎంటమాలజీ ఏఈ తిరుపతయ్య తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే ఈనెల 10-07-2025 నుంచి 25-07-2025 వరకు జాతీయ ఫైలేరియా మరియు నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి వచ్చి ఉచిత మాత్రలు పంపిణీ చెయ్యనున్నట్లు తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరూ వ్యాధి బారిన పడకుండా మాత్రలు వేసుకోవాలని సూచించారు.అలాగే కార్పొరేటర్ స్వయంగా బస్తీ లలో,కాలనీ లలో ప్రజలు వద్దకు వచ్చి వారితో మాట్లాడి వారికి భరోసా ఇస్తా అని హామీ ఇచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 09 జులై 2025

# కార్మిక లేబర్ కోడ్స్ రద్దు చేయడమే లక్ష్యం

సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు
ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:







కార్మికుల లేబర్ కోడ్స్ నల్ల చట్టాలను రద్దు చేయడమే లక్ష్యంగా పోరాటాలు చేయాలని, వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నేడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం ములకపాడులోని వైయస్ భవన్ లో వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో యలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మచ్చ వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తు సామాన్యుడిపై భారాలు మోపుతూ కార్పొరేటర్ సంస్థలకు రాయితీలు ఇస్తుందని ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు మరియు రైతాంగ నల్ల చట్టాలు రద్దు చేయించడమే తమ లక్ష్యం అని అన్నారు. అన్ని రకాల 27 వర్గాల ప్రజలకు నష్టం కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయడం అంటే ఆ వర్గాలకు చెంపపెట్టు లాంటిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, సిపిఎం సిపిఐ మండల కార్యదర్శులు కారం పుల్లయ్య,బుల్లోజు వేణు, మర్మ%శీ% చంద్రయ్య కొరసా చిలకమ్మ,జీలకర్ర పద్మ,ఎలమంచి శ్రీనుబాబు తాటిపూడి రమేష్,కాక వెంకటేశ్వర్లు, బొల్లి సత్యనారాయణ, కొడాలి లోకేష్ బాబు,ఎండి బేగ్, చైతన్య, గోపాలకృష్ణ, కల్లూరి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ హాస్పటల్ కు దీటుగా...
# మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి

జర్నలిస్టుల ఆధ్వర్యంలో.. డాక్టర్లతో సమావేశం వైద్యం పొందుతున్న ప్రతి ఒక్కరిని సమస్యలు అడుగు తెలుసుకున్న జర్నలిస్టులు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నటువంటి.. ప్రభుత్వ ఆసుపత్రి పైన కొంతమంది వ్యక్తులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తే వెంటనే సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. హాస్పటల్ లో ఉన్న వైద్యులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది వైద్యం పొందుతున్నటువంటి ప్రతి ఒక్కరూ హాస్పటల్లో డాక్టర్స్ గాని నర్సులు గాని అందరూ చాలా బాగా చూసుకుంటున్నారని తెలియజేశారు. అంతేకాకుండా జర్నలిస్టులు అందరూ కలిసి హాస్పటల్ మొత్తం తిరిగి చూడడం అలాగే అక్కడ చూసినట్టయితే కొంతమంది తప్పుడు ప్రచారం ఏదైతే చేస్తున్నారో ఆ విధంగా ఏ ఒక్కటి లేదు దయచేసి ప్రభుత్వ ఆసుపత్రిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని జర్నలిస్టులు అందరూ కూడా తెలియజేశారు అనంతరం డాక్టర్లతో అక్కడ ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది ఉదయం ఒకటే కాకుండా రాత్రివేళలా ఎలాంటి కేసులు వచ్చినా మేము చూస్తున్నామని వాళ్లు స్పష్టం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ప్రజా తీర్పు పత్రిక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు అన్వేషణ పత్రిక పద్మారావు మున్నూరు కాపు, సీనియర్ జర్నలిస్టు హైదరాబాద్ ఎస్టేట్ పత్రిక మహేష్ గౌడ్, పోలీస్ నిఘా సీనియర్ జర్నలిస్ట్ కిరణ్, మరియు మన సాక్షి గొంతుక, నేటి సాక్షి, రాయల్ పోస్ట్, జర్నలిస్టులో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఎవరైనా సరే ఆస్పటల్ దగ్గరికి వచ్చి ఎలాంటి హడావిడి చేయాలని చూసినా వెంటనే పోలీస్ సిబ్బందికి లేదా మాకు తెలియజేయాలని డాక్టర్లకు సూచించడం జరిగింది

# వ్యక్తిపై హత్యాయత్నం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మద్యం తాగించి బీరు బాటిల్ తో విచక్షణారహితంగా దాడి.. మధిర మండలం అత్కూరు లోఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన..పోలీసుల అదుపులో నిందితుడు..?తమ్ముడు పై ఉన్న అక్రమ సంబంధం ఆరోపణలు అన్నపై హత్యాయత్నానికి దారి తీసిన సంఘటన మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.ఆత్కూరు గ్రామానికి చెందిన ఖమ్మంపాటి రవి (40) అనే వ్యక్తిపై ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆదివారం రాత్రి మద్యం మత్తులో బీరు సీసాతో తలపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు తెలిసింది. ఆదివారం సాయంత్రం నిందితుడు బాధితున్ని తీసుకొని వెళ్లి పూటుగా మద్యం తాగించి ఈ దాడికి పాల్పడినట్లు తెలిసింది. గ్రామ శివారులోని నిర్జన ప్రదేశంలో జరిగిన ఈ సంఘటన లో బాధితుడు రక్తస్రావంతో స్పృహ కోల్పోయి పడిపోవడంతో చనిపోయాడని నిందితుడు వదిలి వెళ్లిపోయినట్లు తెలిసింది. అపస్మారక స్థితిలోకి వెళ్ళిన బాధితుడు తెల్లవారుజామున స్పృహ లోకి రావడం, రోడ్డు పక్కన చెట్ల పొదల్లో మూలుగుతూ కనిపించడం తో తెల్లవారుజామున వాకింగ్ కి వెళ్తున్న వారు గుర్తించి, బాధితులు ఇచ్చిన సమాచారంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తక్షణమే కుటుంబ సభ్యులు సంఘటన స్థలాన్ని చేరుకొని 108 అంబులెన్స్ సమాచారం కు అందించి పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితులు తలపై శరీరంపై పెద్ద ఎత్తున బలమైన గాయాలు కావడంతో వైద్యులు చికిత్స నిర్వహించారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు చూడడం తో పాటు బాధితుని కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్న పోలీసులు సంఘటనపై విచారణ నిర్వహించి నిందితుడైన వ్యక్తిని అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ దోమల రమేష్ తెలిపారు. కాగా ఈ సంఘటనకు సంబంధించి ఒక అక్రమ సంబంధ వ్యవహారమే కారణమని గ్రామంలో చర్చ కొనసాగుతుండడం గమనార్హం.

# జూలై 9న జరిగే అఖిల భారత
# సార్వత్రిక సమ్మెనుజయప్రదంచేయండి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి దత్తు నాయక్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఏఐటియుసి ఐఎన్టియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి పి. దేవేంద్ర గౌడ్ అధ్యక్షత వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి దత్తు నాయక్, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు శివ వారు హాజరై మాట్లాడుతూ జులై 9న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను కార్మికులు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వంనాలుగు లేబర్ కోడ్ తెచ్చి కార్మిక హక్కులను హరిస్తోంది. నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను పునర్ధించాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సార్వత్రిక సమ్మెలో యావత్ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక లోకానికి ఆయన పిలుపునిచ్చారు. తుక్కుగూడ మంకల్ రావిరాల ఆదిభట్ల మహేశ్వరం కందుకూరు ఈ ప్రాంతాలలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తితే చూపించుకోవడానికి హాస్పటల్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే ఈఎస్ఐ హాస్పిటల్లో నియమించాలని డిమాండ్ చేశారు తాత్కాలికంగా తుక్కుగూడ కేంద్రంలో ఈఎస్ఐ డిస్పెన్సర్ సెంటర్ నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మహేశ్వర మండల అధ్యక్ష కార్యదర్శులు పి దేవేంద్ర గౌడ్ కొమ్మ గళ్ళ రాజు ఎం యాదగిరి శివ రమేష్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు. బి దత్తు నాయక్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి

## ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీస్ న్యాయం
# చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి...
# రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి జోన్ కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, 24%ఇ%7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సీపీ తెలిపారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ మరియు
# ల్యాపారాటమీ సర్జరీ నిర్వహణ..

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ నిర్వహించిన వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన 30 సంవత్సరాల ఒక మహిళ గత కొంత కాలంగా గ్లాడ్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉండడము వల్ల కరీంనగర్ లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో అడ్మిటై ఇ.ఆర్.సి.పి, స్టేటింగ్ చేయించుకుంది. ఈమె తీవ్రమైన గ్లాడ్ బ్లాడర్ ఇన్ఫెక్షన్ పాక్రియస్ ఇన్ఫెక్షన్ లతో బాధ పడుతూ. మూడు రోజుల క్రితం డా. కె. శ్రీధర్ ని సంప్రదించగా, వెంటనే స్పందించి అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించి పేషెంట్ ను అడ్మిట్ చేసుకున్నారు.నేడు సదరు మహిళకు జిల్లా ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో లాప్ సర్జన్ డా. శ్రీకాంత్, జనరల్ సర్జరీ డా . సాయి ప్రసాద్, మత్తు వైద్యులు డా. కృష్ణవేణి, డా. స్వాతి విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ నిర్వహించారు. అదేవిధంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన 35 సంవత్సరాల ఒక మహిళ ఉదయం ఓ పి లో తీవ్రమైన కడుపు నొప్పితో రాగా వెంటనే స్కానింగ్ చేస్తే గర్భ సంచి పక్కకు వున్నా అండాశయము మెలిక పడి గ్యాగ్రినుగా మారడం జరిగింది. ఇదే మహిళకు కడుపులో ఒక్క లీటర్ వరకు రక్త స్రావము జరిగినది. వెంటనే స్పందిచిన వైద్యులు డా. స్రవంతి, గైనకలజిస్ట్, డా. సౌరయ్య, మత్తు వైద్యులు మరియు డా. కె. శ్రీధర్, మెడికల్ సూపరింటెండెంట్ సర్జరీ నిర్వహించి చెడిపోయున భాగాన్ని తొలగించడము జరిగింది. ఎమర్జెన్సీ లో స్పందించి ఈ సర్జరీ చేయడం వల్ల ఆ మహిళకు ప్రాణాపాయ ముప్పు తప్పింది జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలు ఉపయోగించు కోగలరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉచిత బస్సులుఏర్పాటు చేయాలి

బిసి ,ఎస్సి ,ఎస్టి జేఏసీ, డిఎస్పి డిమాండ్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జులై:08

బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం నాడు నల్లగొండ జిల్లా జేఏసీ డిఎస్పి కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని గౌరవ నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఈ డిమాండ్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తలారి రాంబాబు, ప్రధాన కార్యదర్శి శంకర్,ఉపాధ్యక్షులు వినోద్ కోశాధికారి లింగాయన్ జిల్లా నాయకులు వంశి మహరాజ్, సైదులు పాల్గొన్నారు.

# గురువు రుణం తీర్చుకున్న శిష్యుడు

ప్రజా గొంతుక న్యూస్ జులై 8 /భద్రాద్రి కొత్తగూడెం జిలా



(కొత్తగూడెం) నిస్వార్థ సేవకు మారుపేరు గురువులు. రేపటి పౌరులను తీర్చిదిద్దే ఈ గురువుల జీవితాలు ఎన్నో త్యాగాలతో నిండి ఉంటాయి. అలాంటి ఒక నిస్వార్థ గురువు, నేటి ఆధునిక సమాజంలో ఆత్మీయతకు దూరమై, వృద్ధాప్యంలో ఒంటరిగా గుండె సంబంధిత సమస్యలతో పోరాడుతున్నారు. చిన్నతనంలో అక్షరజ్ఞానం నేర్పిన గురువు రమాదేవి పట్ల తనకున్న కృతజ్ఞతను చాటుకున్న జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గండికోట గురువు రుణం తీర్చుకున్న శిష్యుడు రమాదేవి కి కిరణ్ కుమార్ బాసట నేటి ఆధునిక కర్కశ సమాజంలో వృద్ధాప్య దశలో ఉన్నవారిని సొంతవారే కాదనుకుంటున్న తరుణంలో, చిన్ననాటి గురువు పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకుని మానవత్వాన్ని చాటిచెప్పారు జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గండికోట. ఓనమాలు దిద్దించి, జీవితానికి బాటలు వేసిన గురువు రుణం తీర్చుకునే అరుదైన సన్నివేశం ఇది.కిరణ్ కుమార్ కు చిన్నప్పుడు అక్షరాలు నేర్పిన రమాదేవి , ఒక ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. సమాజానికి ఎంతో మంది ఉన్నత పౌరులను అందించిన ఆమె జీవితం, వృద్ధాప్యంలో ఒంటరితనంతో, గుండె సంబంధిత సమస్యలతో పోరాడుతోంది. వైద్యులు ఆమెకు గుండె ఆపరేషన్ అవసరమని సూచించారు. ఈ వార్త తెలిసిన కిరణ్ కుమార్ చలించిపోయారు.తక్షణమే రమాదేవి ని పరామర్శించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆమెకు అండగా నిలబడాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ సహకారంతో గుండె ఆపరేషన్ చేయిస్తానని రమాదేవి కి భరోసా కల్పించారు. కేవలం మాటలతో సరిపెట్టకుండా, అందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రారంభించారు.ఈ సంఘటన నేటి సమాజానికి ఒక గొప్ప సందేశాన్నిస్తుంది. వృద్ధాప్యంలో ఉన్నవారిని నిర్లక్ష్యం చేయకుండా, వారికి అండగా నిలబడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని కిరణ్ కుమార్ గండికోట తన చేతలతో నిరూపించారు. గురువు పట్ల ఆయన చూపిన ఈ గౌరవం, కృతజ్ఞత భావం ఎంతో మందికి ఆదర్శప్రాయం




# సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ప్రజాగొంతుక (పాపన్నపేట జూలై 8)

ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం పాపన్నపేటలో ఆయన మాట్లాడుతూ...ప్రజలు తన ఫోన్లకు వచ్చే మోసపూరిత లింకులు తెరవద్దన్నారు.అపరిచిత వ్యక్తులకు ఫోన్లో వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతాల వివరాలు ఎట్టి పరిస్థితుల్లో తెలుపవద్దని సూచించారు.మోసపూరిత ఏపీకే ఫైళ్లు, లింకులు ఓపెన్ చేస్తే సమాచారం అంతా సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్తుందని వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దన్నారు.అత్యాశకు పోయి మోసపూరిత వెబ్ సైట్ లలో పెట్టుబడులు లాంటివి చేయవద్దని పేర్కొన్నారు.సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబరుకు ఫిర్యాదు చేయాలన్నారు.విద్యార్థులు తమ కుటుంబీకులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు.పోలీసు, సిబ్బంది, తదితరులున్నారు.

# ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చందు జన్మదిన వేడుకలు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి,నవ తెలంగాణ దినపత్రిక సీనియర్ పాత్రికేయులు కలకొండ చంద్రశేఖర్(చందు) జన్మదిన వేడుకలు పాత్రికేయ మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఈ జన్మదిన వేడుకలలో ముందుండి నడిపించిన రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అయ్యలగారి కృష్ణయ్య కేక్ కట్ చేస్తూ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ప్రజా గొంతుక రిపోర్టర్ ఘంటసాల పెంటయ్య,చంద్ర న్యూస్ రిపోర్టర్ దొరెపల్లి శ్రీనివాస్,కొడుదుటి భాను, దినేష్,జన్మదిన వేడుకలో పాల్గొనడం జరిగింది.



# వైయస్సార్ వీరాభిమాని ఎస్ ఎస్ సాజిద్ ఆధ్వర్యంలో

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (జులై 08)సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, జలయజ్ఞం ప్రదాత, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని జిల్లా మైనార్టీ నాయకులు ఎస్ ఎస్ సాజిద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ వీరాభిమాని సాజిద్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు స్ఫూర్తితో నేటికీ అమలవుతున్నాయని అన్నారు. వైఎస్ఆర్ మరణించిన రోజు ఆత్మ యత్నం చేసినట్లు పేర్కొన్నారు. వైఎస్ జగన్ సీఎం కావాలంటూ సెల్ ఫోన్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం చేయగా కేసు నమోదు అయిందన్నారు. వైఎస్ఆర్ కుటుంబం సాజిద్ ఖాన్ అని పేరు పెట్టి పిలిచేలా పేరు సంపాదించుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఫీజుల కొరకు జగన్ ఉద్యమానికి సంఘీభావంగా నిరసన వ్యక్తం చేయగా ఐదు రోజులు జైలుకి వెళ్ళినట్లు చెప్పారు. త్వరలో సైకిల్ యాత్ర చేస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్ నుకలవనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎండి గౌస్, వసీం, రహీం, కిరణ్, రవీందర్ రెడ్డి, కనుకు ప్రసాద్, మై బెల్లి, రియాజ్, కత్తి వెంకన్న, సిహెచ్ వంశీ, తదితరులు పాల్గొన్నారు



# బసవతారక్ నగర్ లో పర్యటించిన సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 08 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి మండలం బసవతారక నగర్ గుడిసె వాసుల ప్రాంతాన్ని మంగళవారం సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సందర్శించారు. కూల్చి వేతలు జరిగిన ప్రాంతంలో పర్యటన చేశారు..గుడిసె వాసులతో కలిసి మాట్లాడారు.. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఈ భూమి తమదని కోర్టులో గెలిచామంటూ పేదల గుడిసెలు కూల్చివేయడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడే నివాసం ఉంటున్న పేదలని అర్ధాంతరంగా ఖాళీ చేయించడం అన్యాయం అని అన్నారు. కొంతమంది బ్రోకర్లు డబ్బు ఆశ చూపి పేదల భూములు లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. పేదలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని ఎవరు కూడా భయపడాల్సిన పని లేదని అన్నారు. గుడిసెలు కూల్చిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి, కలెక్టర్ లతో ఈ విషయంపై మాట్లాడుతానని అన్నారు. పేదలు ఇక్కడ నివాసం ఖాళీ చేయకుండా ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా భయపడకుండా గుడిసె ప్రాంతంలో నివాసం ఏర్పరుచుకోవాలని పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి యాదయ్య, శేర్లింగంపల్లి జోన్ కార్యదర్శి సి.శోభన్, నాయకులు డి.జగదీష్, కె.కృష్ణ, కె.శ్రీనివాస్, వరుణ్, అతిక్ అహ్మద్, కృప, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ 08 07 2025మెదక్ జిల్లా వెల్దుర్తి

దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రజానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని, ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ గౌడ్, శేఖ గౌడ్ ఈ సందర్భంగావారుమాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిలేకపోయినా, ప్రజల హృదయాల్లో సజీవంగా ఉన్న నేత. సామాన్య ప్రజల కోసం నిత్యం పోరాడిన గొప్ప నాయకుడు. ఆయన ఆశయాలే మనకు మార్గదర్శకాలుగా ఆయన ఆశలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల కృషి ఎంతో అవసరం ఉందని వారు అన్నారుతెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వస్తే కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను ఒకటి ఒకటిగా నెరవేర్చు ప్రయత్నంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకుల అవు సు ల మల్లేష్ జగ్గా శంకర్ గౌడ్ ఎన్ కిష్ట గౌడ్ ముక్తా బాయ్%శ్రీ% కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులుపాల్గొన్నారు

# పరిశుభ్రతతోనే ఆరోగ్య భద్రత:

డీఈ సత్యరావు,శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్

33వ వార్డులో 100 రోజుల ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్,( జులై 08)సూర్యాపేట:




పరిశుభ్రతతోనే ఆరోగ్య భద్రత అని మున్సిపల్ డీఈ సత్యరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ అన్నారు.100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం పట్టణంలోని 33వ వార్డులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి నిల్వలతో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు విస్తరించే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీలలో నీరు నిలిచేలా ఉంచకూడదని తెలిపారు.గృహ, వాణిజ్య, వ్యాపార ప్రదేశాల్లో చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని కోరారు. అలాగే వీధుల్లో సంచరించే కుక్కలకు బెల్టులు వేసి, టీకాలు వేయించాలన్నారు. శిథిల భవనాల్లో నివసించొద్దని, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పౌరులు పరిశుభ్రతను అలవర్చుకుంటేనే అనారోగ్య సమస్యలు దరిచేరవని, అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరారు. కార్యక్రమంలో 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల వాసు, మీలా వంశీ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మల్యాల లో వై.యస్.ఆర్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక /మల్యాల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, ఇందిరా జలప్రభ, రాజీవ్ యువశక్తి, సంక్షేమ పెన్షన్లు, బడిబాట, పేదలకు భూ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు లాంటి అనేక పథకాలు పేద ప్రజల కోసం తీసుకొచ్చిన మహానుభావులు వారు ప్రజల గుండెల్లో ఎప్పుడూ ఉంటారని కొనియాడారు .ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి వెలుమ లక్ష్మారెడ్డి దారం ఆదిరెడ్డి , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, ఎండి ఇమామ్,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్ కోరే రెడ్డి , నరసింహారెడ్డి, కొండపత్తిని అనిల్ , కోరేపు వెంకటేష్, మిలిటరీ శ్రీనివాస్, కొట్టేపల్లి బాబు , చిరుత మారుతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 09 జులై 2025

# దేశవ్యాప్తంగా జరిగే సమ్మెనుజయప్రదం చేయండి

టి యు సి ఐ జిల్లా కార్యదర్శి రామయ్య.......
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మోడీ తీసుకొచ్చిన కార్మిక నాలుగు లేబర్ కోడ్ లను మరియు మోటార్ రంగముపై ఆధారపడి జీవిస్తున్న వేలాదిమంది కార్మికులను రోడ్ల పాలు చేసే మోటార్ యాక్టివ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఆటో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య, ఆటో జేఏసీ నాయకులు పాల్వంచ కృష్ణ, జిల్లా ఉపేందర్, సత్తార్ మోహన్ రావు, కోరారు రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సమ్మె జయప్రదం కోసం ఆటో జేఏసీ సమావేశం కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. దీనిలో జి రామయ్య, పాల్వంచ కృష్ణ మోహన్ రావు, సత్తార్ జిల్లా ఉపేందర్ మాట్లాడుతూ మోటార్ వాహన చట్టాన్ని మోడీ ప్రభుత్వం అమలు చేయటం వలన ఆటో మోటార్ కార్మికులకు శాపంగా మారబోతుందని దాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జులై 9 వ తారీఖు నాడు జరిగే సమ్మెకు ఖమ్మం జిల్లాలో నగరంలో ఉన్న ఆటోలు సంపూర్ణ బంద్ ప్రకటించారు. కావున ప్రయాణికులు మరియు ఆటో కార్మికులు గమనించవలసిందిగా వారి విజ్ఞప్తి చేశారు. నాలుగు లేబర్ కోడ్ లవలన కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి తీసుకపోవటానికి నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దాన్ని వెంటనే రద్దు చేయాలని వారు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల నియంత్రించాలని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాల ప్రైవేటీకరణను ఆపాలని పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ధారించాలని చట్టపరమైన హామీ ఇవ్వాలని, ఈ డిమాండ్ల సాధన కోసం జులై 9న జరిగే సమ్మెకు ఆటో కార్మికులు సమయత్వం కావాలని వారు పిలుపునిచ్చారు నేడే పెవి లియన్ గ్రౌండ్ నుండి భారీ ప్రదర్శన లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నగర కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్ ఆటో జేఏసీ నాయకులు ములకలపల్లి లక్ష్మీనారాయణ ఎస్ వెంకటేశ్వర్లు మైసా ఆంజనేయులు వేణు సలీం రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల నివాసాల జోలికి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం
శేరిలింగంపల్లి ప్రతినిది, జులై 08 (ప్రజాగొంతుక) :



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామంటూ పేదల ఇండ్లను కూల్చే ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటలను అమలు చేస్తామని ఒక్క ఉచిత బస్సు తప్ప మిగతా ఐదు గ్యారెంటీల ఊసులేదని వాటి గురించి ప్రజలు ప్రశ్నిస్తారని ముందుగానే ఏడవ గ్యారెంటీ పేరుతో అమలు చేస్తామని ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని వికాలాంగులకు 6000 రూపాయలు, వితంతులకు వృద్ధులకు 4000 రూపాయల పింఛన్ ఇస్తామని ప్రతి మహిళకు 2500 రూపాయలు నెలసరి జమ చేస్తామని అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. గత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలో మిగిలి ఉన్న డబుల్ బెడ్ రూమ్ లు అందరికీ పంపిణీ చేయాలని ఎంసిపిఐ(యు) డిమాండ్ చేస్తుంటే స్థానిక అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, తాండ్ర కళావతి, వి. తుకారాం నాయక్, కర్ర దానయ్య, గ్రేటర్ హైదరాబాద్ సభ్యులు బి విమల, మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు జి లలిత, వి అనిత, డి నర్సింహా, బి అరుణ, ఇషాక్, ఏఐఎఫ్ డివై హైదరాబాద్ కమిటీ నాయకులు దేపూరి శ్రీనివాసులు, విద్యార్థి సంఘం నాయకులు యం శ్రీకాంత్ పార్టీ సభ్యులు యం రాములు, చైతన్య, ఈశ్వరమ్మ, ఇందిరా, వెంకటేశ్వరరావు.. అబ్దుల్లా, ఖాదర్ వల్లి, జంగయ్య, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీని సందర్శించిన మేఘాలయ అసెంబ్లీ సభ్యుల బృందం

శేరిలింగంపల్లి ప్రతినిది, జులై 08 (ప్రజాగొంతుక) :




మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యేల బృందం మంగళవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ని సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నర్సింహా చార్యులు స్వాగతం పలికారు. తెలంగాణ శాసనసభ, శాసన మండలి మందిరాలను చూపించి అన్ని విషయాలను వివరించారు. తదనంతరం శాసన సభ సమావేశం మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సమావేశంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విధి విధానాలు కాగ్ నివేదికలపై జరుపుతున్న చర్చల వివరాలు సమీక్షించుకున్నారు. అలాగే, అసెంబ్లీ సమావేశాల తీరుతెన్నుల గురించి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్రం లో జరుగుతున్న ప్రజా పథకాలు, జరుగుతున్న అభివృద్ధి గురించి పరస్పరం ఎమ్మెల్యే వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, ప్రత్యేక రాష్ట్రం ఉద్దేశ్యాలను, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఔన్నత్యం గురించి మేఘాలయ అసెంబ్లీ సభ్యుల బృందానికి సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ చార్లెస్ పిన్గ్రోప్, ఎమ్మెల్యేలు శ్రీ లహ్కామెన్ రింబుల్, రూపా ఏం. మార్క్ తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్‌లోబిజెపి నాయకుల ధర్నా

బడంగ్‌పేట్‌లో భూ కబ్జాల వెనుక అధికారుల మౌనం %-% కమిషనర్ కమిషన్లకు తలవంచిన నిర్వాకంపై బీజేపీ ఆందోళన
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్కుల స్థలాలు, పబ్లిక్ ప్రాపర్టీలు క్రమంగా భూ మాఫియా చేతుల్లోకి వెళ్తున్నాయి. ప్రజల కోసం కేటాయించిన ఈ స్థలాలు కబ్జా అవుతున్నా, అధికార యంత్రాంగం చేతులెత్తేసినట్టుగా వ్యవహరిస్తోంది. భారతీయ జనతా పార్టీ తరపున కలెక్టర్ కార్యాలయం, సీడీఎంఏ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయానికి అనేకసార్లు ఫిర్యాదులు చేసినా ం స్పందన శూన్యం. ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ కమీషన్ల కోసం అక్రమాలను ప్రోత్సహిస్తూ, కబ్జాదారుల పక్షాన వ్యవహరిస్తుండటం తీవ్రంగా ఖండించదగిన విషయం. ఇప్పటివరకు ఒక్క విచారణ కూడా ప్రారంభించకుండా, చర్యలతో కబ్జాలను పెంపొందించే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టింది. అధికారుల నిర్వాకాన్ని తీవ్రంగా ఖండించిన బీజేపీ నాయకులు, భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలను సహించబోమని, ప్రజల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. "కబ్జాదారులకు కమిషన్లు తీసుకుని అండగా నిలుస్తున్న అధికారుల్ని కూడా బీజేపీ ప్రశ్నించక తప్పదు. ప్రజాసంపత్తి పరిరక్షణకు ఇది ఒక శంఖనాదం" %-% బీజేపీ హెచ్చరిక. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగుడం రామకృష్ణారెడ్డి రాముడి వీర కర్ణ రెడ్డి మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి దడిగా శంకర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తర మల్లేష్ యాదవ్ నవార శ్రీనివాస్ రెడ్డి జక్కిడి మధుసూదన్ రెడ్డి మంగపతి నాయక్ కొంతం ప్రకాష్ రెడ్డి తీగల సురేందర్ రెడ్డి లాల సందీప్ కుంటి భాస్కర్ బంగారు రాజ్ కుమార్ హేమంత్ రెడ్డి అగ్రిసెట్టి సైదులు బిట్టు శశి రెడ్డి కొంత మురలీధర్ రెడ్డి ప్రవీణ్ గౌడ్ లక్ష్మీనారాయణ నగేష్ రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల అభివృద్ధికి ఆదర్శంగా దాతృత్వం

చిన్న చిలకమర్రి ప్రాథమిక పాఠశాలకు బ్యాండ్‌సెట్ విరాళంగా అందజేతదాత విజయేందర్ రెడ్డికి హెచ్‌ఎం కృష్ణయ్య కృతజ్ఞతలుషాద్‌నగర్, జూలై 8 (ప్రజా గొంతుక):



ఫరూఖ్‌నగర్ మండలం చిన్న చిలకమర్రి గ్రామానికి చెందిన విజయేందర్ రెడ్డి తన దాతృత్వంతో గ్రామాభివృద్ధిలో ఆదర్శంగా నిలిచారు. మంగళవారం ఆయన గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రార్థనల కోసం ఉపయోగపడే బ్యాండ్‌సెట్‌ను విరాళంగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్యకు స్వయంగా బ్యాండ్‌సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థుల ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడేలా ఈ చిన్న సహాయం చేశాను. వారి విద్యా ప్రయాణంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉంది," అని అన్నారు. హెచ్‌ఎం కృష్ణయ్య మాట్లాడుతూ, "బ్యాండ్‌సెట్ లాంటి ఉపకరణాలు ప్రార్థన సమయంలో విద్యార్థుల్లో నియమశీలత, శ్రద్ధ పెంపొందించడంలో సహాయపడతాయి. ఈ ప్రయత్నం ఇతర దాతలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలి," అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగిళ్ల జగదీశ్వర్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి దాతృత్వ చర్యలు పాఠశాల అభివృద్ధికి ఎంతో మేలు చేస్తాయని గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# రెండు లక్షల రుణమాఫీ చేసి చూపించాం.

హాఫీజ్ మొల్సాబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్.
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జులై 8)



రెండు లక్షలు రుణమాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారం లో చెప్పిన రేవంత్ రెడ్డి అధికారం లో రాగానే మాట మార్చారాని తెరాస నాయకులు కేటీర్ ఆరోపించిందాన్ని తీవ్రంగా ఖండిస్తున్న మని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ అన్నారు, అయన మంగళవారం రోజు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం లో రాగానే ఒకేసారి 21వేల కోట్ల రూపాయలు తో 25లక్షల రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ప్రజాప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి చెందుతున్నదని హాఫిజ్ మొల్సాబ్ అన్నారు, మీకు దమ్మోంటే రుణమాఫీ కానీ వారి జాబితా బయట పెట్టాలని డిమాండ్ చేసారు, ఇప్పటికైనా దొంగ నాటకాలు, డ్రామాలు ఆపాలని అన్నారు, లేకుంటే మిమ్మల్ని దునియా లో ఎవరు నమ్మరు అని అన్నారు.

# కేంద్రమంత్రికి వినతి పత్రం అందజేసిన అందెల శ్రీరాములు

అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి వినతి పత్రం అందజేసిన శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై గత కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ఈరోజు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లోని వారి కార్యాలయంలో కలిసి రోహింగ్యాలు అక్రమంగా పొందుతున్నటువంటి ప్రభుత్వ గుర్తింపు కార్డులు, వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ లు, సిమ్ కార్డుల వివరాలను సాక్షాదారాలతో బండి సంజయ్ కి అందించి వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అందుకుగాను బండి సంజయ్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం చర్చించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్న



# విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలి

అదనపు కలెక్టర్ పి. అమరేందర్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ, స్పష్టమైన లక్ష్యంతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ పి. అమరేందర్ అన్నారు. మంగళవారం ఆయన అమ్రాబాద్ మండలం మన్ననూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈఓ రమేశ్ కుమార్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన వసతులు, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. చిన్నతనం నుంచే క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్య స్పష్టత వంటి విలువలను విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. అంతకుముందు, మన్ననూరు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ట్రైకార్ పథకం కింద చెంచు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శానిటరీ నాప్‌కిన్ తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినులకు నాణ్యమైన శానిటరీ నాప్‌కిన్లను సరఫరా చేసే అవకాశాలను, నాణ్యత ప్రమాణాలను, మార్కెటింగ్ అంశాలను మహిళా సంఘాలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాల్ కిషన్ నాయక్, టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

రాజీవ్ స్మారక భవనములో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి  జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు  వేసి నివాళులు అర్పించిన రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్ రాజీవ్ స్మారక ఆర్గనైజర్ నల్ల నరసింహ ఓ బి సి మున్సిపల్ అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్ ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా ఐ ఎన్ టి యుసి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ ప్రభాకర్ బుచ్చి రాములు ఆవుల అంజిబాబు చిత్రపటానికి తదితరులు నివాళులు అర్పించడం  జరిగినది.



# ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి మెదక్ ఆర్డిఓరమాదేవి

ప్రజాగొంతుక (పాపన్నపేట జూలై 8)

మెదక్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్  రమాదేవి ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది తమ తమ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న 59 పోలింగ్ బూతులలో నిర్వహించాల్సిన విధి విధానాలను వారికి వివరించారు వీరి వెంట పాపన్నపేట తాసిల్దార్ సతీష్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ చరణ్ సింగ్ తదితరులు ఉన్నారు.

# నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పించాలని......

## .. జె సి, జె శ్రీనివాస్ కి వినతి పత్రం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా బ్యూరో :జులై:08



నల్లగొండ జిల్లా  అఖిల భారత ప్రజాతంత్రమహిళా సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలోని అన్ని ఆసుపత్రులు మరియు ప్రాథమిక చికిత్స కేంద్రాలలో వైద్యం నిమిత్తం వచ్చేప్రజలకు అందుబాటులో సౌకర్యాలు మరియు ఎదుర్కొంటున్న సమస్యల మీద సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో మా దృష్టికి వచ్చినసమస్యలను తమరి దృష్టికి తీసుకొస్తున్నాము.కావున తమరు ప్రజల ఆర్యోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సత్వరమే సమస్యలను పరిష్కరించగలరనిసవినయముగా మనవి చేయుచున్నాము.కృతజ్ఞతలతోజిప్రాథమిక కేంద్రాలు మరియు ఆసుపత్రుల వారీగా సమస్యలు:1. నల్లగొండ జిల్లా కేంద్రంలోని గొల్లగూడ ఆసుపత్రికి నిత్యం వేలాది మంది వైద్యం కోసం వస్తున్నారు. వారిలో ముఖ్యంగా గర్భిణులుచెకప్ కోసం వచ్చినప్పుడు కనీసం ఓ.పి రాయడానికి సరైన గది లేదు మరియు గర్భిలకు సరిపడా డాక్టర్లు, మెషనరీ (లాప్రోస్కోపి),న్యూట్రీషన్ కిట్స్, ఐరన్ ట్యాబ్లెట్స్,ఐరన్,సిరప్ అందుబాటులో లేక ప్రజలు బయట ప్రైవేటు హాస్పిటల్ మరియు ఫార్మసీలకు వెళ్ళిదోపిడికి గురి అవుతుకున్నారు.దంత వైద్య విభాగంలో డాక్టర్లు అందబాటులో లేరు.2.నల్లగొండలోని మాన్యంచెల్క ప్రాథమిక చికిత్సా కేంద్రానికి స్వంత భవనం అందుబాటులో లేక అద్దె భవనంలో నడుపుతున్నారు.ఆశావర్కర్లకు రెండు సంవత్సరాల నుండి వేతనాలు అందక ఇబ్బందులకు గురౌతున్నారు.స్వంత భవనాన్ని నిర్మించాలి మరియు ఆశావర్కర్ల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలి.3. లైన్వాడ ప్రాథమిక చికిత్సా కేంద్రంలో డాక్టర్స్ అందుబాటులో ఉన్న ప్రజలకు వ్యాధి నిర్ధారిత పరీక్షలు చేయడం లేదు మరియుడాక్టర్లకు కేటాయించిన వాష్రూమ్స్ నిర్వహణ లేక ఇబ్బందులు పడుతున్నారు.4. పానగల్ ప్రాథమిక చికిత్సా కేంద్రంలో త్రాగు నీటి వసతి కల్పన. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో వర్షాకాలంలో వర్షపు నీరులోపలికి రావడంతో పాములు, తేలు వస్తున్నాయి దానితో వైద్యానికి వచ్చే ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. సరిపడా నర్సులు, ఆశా వర్కర్లు, అటెండర్స్ అందుబాటులో లేకపోవడంతో వైద్య సదుపాయాలు సరిగా ప్రజలకుఅందడం లేదు.5. నల్లగొండ మండలం రాములబండ ప్రాథమిక చికిత్సా కేంద్రంలో గర్భినిలకు స్కానింగ్ మెషనరీ లేక బ్బందులు పడుతున్నారు. కుక్కకాటు మరియు పాము కాటుకి సంబంధించిన వ్యాక్సిన్లు మరియు షుగర్కు మందులు అందుబాటులో లేక సామాన్య ప్రజలుఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.6చిట్యాల ప్రాథమిక చికిత్సా కేంద్రంలో ప్రజలకు తగిన విధంగా మెడిసిన్ అందుబాటులో లేవు. వారికి సరిపడమందులను అందుబాటులో ఉండేలా చేయాలి.7. నార్కట్పల్లి, కట్టంగూర్, వెలిమినేడు ప్రాథమిక చికిత్సా కేంద్రాలలోను లోని డాక్టర్లు లేక కేవలం ఫార్మసిస్టులు మాత్రమే ఉన్నారు.మరియు కుక్క కాటు మరియు పాము కాటుకి సంబంధించిన వ్యాక్సిన్లు మరియు షుగర్కుమందులు అందుబాటులో లేక సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.8 నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్ మరియు రేడియాలజిస్ట్ సౌకర్యం లేదు.9. కొండమల్లేపల్లి ప్రాథమిక చికిత్సా కేంద్రంలో హెూమియోపతి డాక్టర్, నర్సు, స్వీపర్, వాష్రూం, మరియు స్కానింగ్ సౌకర్యంఅందుబాటులో లేరు.10. హాలియా ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ సదుపాయం లేదు.11. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో వాష్ రూం సౌకర్యం, బెడ్ షీట్స్ మరియు నర్సుల కొరత ఉంది. బంగారుగడ్డ సబ్ సెంటర్ భవనంశిధిలావస్థలో ఉంది.12. కనగల్ ప్రాథమిక చికిత్సా కేంద్రంలో ప్రాథమిక చికిత్సా కేంద్రంలో గర్భినిలకు స్కానింగ్ మెషనరీ లేక ఇబ్బందులు పడుతున్నారు. కుక్కకాటు మరియు పాము కాటుకి సంబంధించిన వ్యాక్సిన్లు మరియు షుగర్కు మందులు అందుబాటులో లేక సామాన్య ప్రజలుఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పై సమస్యలను సత్వరమే పరిష్కరించగలరని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం తరపున డిమాండ్‌చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో  ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, జిల్లా ఆఫీస్ బేరర్స్ కొండ అనురాధ, తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధన, జంజీరాల ఉమారాణి, పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 09 జులై 2025



# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసిన

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక/నర్సాపూర్ జులై 08:

మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లో నీ యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది డిచ్చార్జ్ కావడం జరిగింది.కావున మంగళ వారం నాడు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి .మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి తో కలిసి వారి స్వగృహంలో కే సి ఆర్ కు పుష్ప గుచ్ఛం అందచేసి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.

# కోమరగౌని వెంకటేష్ గౌడ్,అఖిల్గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాలకు బల్లలు, ఆఫీసు టేబుల్ పంపిణీ

**శేరిలింగంపల్లి,ప్రతినిధి, జులై 08 (ప్రజాగొంతుక) :**



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలు పాల్గొన్నారు. ఖాజాగూడ కు చెందిన కోమరగౌని శంకర్ గౌడ్ గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటేష్ గౌడ్, మనవడు అఖిల్ గౌడ్ పాఠశాలకు బల్లలు, ఆఫీస్ టేబుల్ అందజేశారు. కీర్తిశేషులు శంకర్ గౌడ్ జ్ఞాపకార్థం పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, అఖిల్ గౌడ్ స్థానిక నేతలు, నాయకులు కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ప్రభుత్వ పాఠశాలకు బల్లలు, టేబుల్ అందజేసిన అఖిల్ గౌడ్ తన దాతృత్వాన్ని చాటుకోవడం జరిగిందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలన్న ఆలోచన నిజంగా ప్రశంసనీయమైనది అన్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటూ సమాజ సేవలో ముందుంటున్న వెంకటేష్ గౌడ్ గారు, తండ్రికి తగిన తనయుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని కొనియాడారు. విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివితే రానున్న జీవితంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని చదువుల్లో రాణించి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాగా చదివి తల్లిదండ్రుల, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు డొనేట్ చేయడానికి దాతలు ముందుకు వస్తే, తాను సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రథమ ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, శ్యామలా, ఉపాధ్యాయులు నరహరి, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, సుధాకర్, అరుణ్, కిషోర్, నవీన్, ప్రభాకర్, సత్తయ్య, పవిత్రమ్మ, నిర్మలమ్మ, యాదయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల లో వన మహోత్సవం -2025 కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

ప్రజా గొంతుక ప్రతినిధి ( ఇంద్రాల హరీష్),కోరుట్ల






కోరుట్ల పట్టణం లో మంగళవారం రోజున పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ స్వయంగా మొక్కలు నాటారు.మరియు మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఒక్కొక్కరు ఒక మొక్క నాటాలి అనే నినాదం తో మొక్కలు నాటాలని,ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహోత్సవం -2025 కార్యక్రమాన్ని సోమవారం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు .ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందని అన్నారు.మనం చెట్టును కాపాడితే, చెట్టు మనల్ని కాపాడుతుంది. ఆడబిడ్డలు ఇంట్లో పిల్లలను పెంచుతున్నట్టుగానే ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలను నాటాలి. ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అనుభవంతో నేర్చుకున్న పాఠాలు. అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనే పిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలి అలా చేస్తే తెలంగాణ మొత్తం హరితవనంగా మారుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్, ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మహిళా సంఘాల సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పింగిలి రాకేష్ కు రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ పదవి దక్కేనా

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్



కష్టపడ్డ కార్యకర్తను అధిష్టానం గుర్తించినా పార్టీని నమ్ముకుని పదేళ్లుగా ప్రజాసేవలో రాకేష్ జమ్మికుంట మండలం కోరేపల్లి గ్రామానికి చెందిన పింగిలి రాకేష్ గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో విస్తృత సేవలు అందిస్తూ నికాసాయిన కార్యకర్తగా పనిచేస్తున్నారు . కాంగ్రెస్ పార్టీకి అనుబంధమైన ఫిషరీస్ కార్పొరేషన్ లో పార్టీ అధిష్టానానికి ఆయనే పలుమార్లు దరఖాస్తు పెట్టుకున్నాడు సామాన్య కార్యకర్త నుండి అంచలు అంచలుగా ఎదుగుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ జెండాను గుండెలపై పెట్టుకుని పది సంవత్సరాలు నిస్వార్థంగా సేవలు అందించిన పింగిలి రాకేష్ పార్టీ కరోనా టైం లో కూడా పలు సేవా కార్యక్రమాలు ఎన్నో చేశాడు ప్రజా సమస్యల పైన ఎన్నో పోరాటాలు చేశారు రైతుల సమస్యలపై అధికారులను ప్రశ్నించాడు అగ్రనాయకత్వం తను చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ పది సంవత్సరాలుగా ఫిషరీస్ కార్పొరేషన్ సభ్యత్వాల కోసం కష్టపడి పనిచేశానని సామాన్య కార్యకర్త స్థాయి నుండి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పార్టీని అభివృద్ధి పథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషించానని తెలిపారు మత్స్యకారుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేశానని హుజురాబాద్ శాసనసభ్యులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో చాపల పెంపకం విషయంపై వాగ్వాదం చేయడం జరిగిందని ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో గుర్తింపు లభిస్తుందని ఆ నమ్మకంతో తను ఉన్నానని ఆ నమ్మకంతోనే 10 సంవత్సరాలుగా పార్టీని పట్టుకొని సేవలు చేస్తున్నానని ఆయన తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు పార్టీ పెద్దలు తను చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ పదవిని తనకు ఇప్పించాలని అధిష్టానాన్ని కోరారు తనకు వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని సహచర కాంగ్రెస్ నాయకులు కూడా మద్దతు తెలిపారు

# వైయస్సార్ జయంతి వేడుకలు...

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తరాలు మారిన ఆయన పాలనను ఎవరు మర్చిపోలేదన్నారు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ జలయజ్ఞం రైతు రుణమాఫీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా విద్యుత్ రంగం రోడ్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యతను ఇచ్చారని కొనియాడారు ఆయన 29 సంవత్సరాలకే అసెంబ్లీలో పులివెందుల నుండి అడుగుపెట్టారని 1983లో అంటే కేవలం 35 సంవత్సరాల వయసుగల ఆయన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన నాయకుడుగా చరిత్ర సృష్టించాలన్నారు ఐదు సార్లు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఎంపీగా గెలిచి పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తాను మాత్రం పదవిలోనే కొనసాగాడని అలాగే 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించారన్నారు అనంతరం ఆయన ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలుపరచి ప్రజల గుండెల్లో ఒక చేదరని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడని తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్ తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్ మ్యాకల నర్సయ్య చిటిమెల్లి రంజిత్ కుమార్ గుప్తా కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసి ఉర్ రహమాన్ వసీం పట్టణ నాయకులుఆడెపు మధు వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ గోడికే రాములు కోట గంగాధర్ రిజ్వాన్ పాషా చిట్యాల లక్ష్మీనారాయణ పెండెం రమేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కంటి శిబిరానికి విశేష స్పందన

సుంకిరెడ్డి ఆధ్వర్యంలో నాలుగో రోజు వైద్య శిబిరం విజయవంతంఈ రోజు 28 మంది రోగులకు శుక్లాల శస్త్రచికిత్సలు పూర్తయినట్లు నిర్వాహకులు కల్వకుర్తి, జులై 8 (ప్రజా గొంతుక):



పట్టణ కేంద్రంలోని సీకేఆర్ కల్యాణ మండపంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఐక్యత సంస్థ అధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఈ శిబిరం నిర్వహించబడుతోంది. శంకర నేత్ర చికిత్స కేంద్రం వైద్య బృందం ఆధ్వర్యంలో నిపుణులు సేవలు అందిస్తున్నారు.మంగళవారం నాలుగో రోజు శిబిరాన్ని 800 మందికి పైగా రోగులు సందర్శించారు. వీరిలో 550 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 350 మందికి పైగా వారికి అవసరమైన కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమైన 30 మంది రోగులను ఎంపిక చేసి, వారిలో 28 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ, “మన కళ్లను నిర్లక్ష్యం చేయకూడదు. చిన్న చిన్న సమస్యలే పెద్ద సమస్యలకు దారితీయవచ్చు. అందుకే ప్రజల కంటి ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాం. గత నాలుగు రోజులలో దాదాపు 3000 మందికి పైగా ఈ శిబిరాన్ని సందర్శించగా, 2200 మందికి కంటి పరీక్షలు నిర్వహించాం. 1300 మందికి పైగా వారికి అవసరమైన కంటి అద్దాలను ఉచితంగా అందించాం. 120 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేయగా, అందులో చాలామందికి చికిత్సలు పూర్తయ్యాయి. ఆదివారం వరకు ఈ శిబిరం కొనసాగుతుంది. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యత సభ్యులు నరేందర్ గౌడ్, యూసఫ్ బాబా, గణేష్, యాదయ్య, రమేష్ నాయక్, శేఖర్, రాఘవేందర్, శ్రీపతి, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటలి. నోముల భగత్.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు

రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ సత్త చాటాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు మంగళవారం గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల పొట్ట కొట్టి కాంగ్రెస్ నాయకులు కడుపు నింపుకుంటున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతిరావు నాయకులు ధనుంజయ పోలే రామచంద్రం మేకల వెంకట్ రెడ్డి బొజ్జయ్య గోపాల్ రెడ్డి శ్రీవాణి రాములు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళాశక్తి సంబరాలు

జులై 8 ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:





హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కేంద్రంలో మహిళా గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఏపిఎం అనిత అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్డిఏ శ్రీనివాస్ పాల్గొని మహిళా సభ్యులకు మహిళా గ్రామైక్య సంఘాల ద్వారా సాధించిన అభివృద్ధిని రాబోయే కాలంలో సాధించే లక్ష్యాల గూర్చి చర్చించారు తదనంతరం మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్ గ్రామ సీఏ లు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు యువవికాసం అవర్నెస్ ప్రోగ్రామ్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో పి ఎం జె ఎఫ్ డిస్టిక్ గవర్నర్ మోహన్ రేపల గారి పుట్టినరోజు సందర్భంగా చౌటుప్పల్ మోడల్ స్కూల్లో యువవికాస అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పి శ్రీనివాస్ చారి మూట వెయిటర్ ట్రేనార్ రేణుక కొండపల్లి కోట్ల సాయి కిరణ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జగన్నాథ్ కార్యదర్శి ఎండి పాషా ట్రేజరర్ ఎస్ మంగయ్య పోస్ట్ ప్రెసిడెంట్ కె ప్రసాద్ కాసుల వెంకటేశం కాసానం రామ్ రెడ్డి కామిశెట్టి భాస్కర్ పోలోజు రాజు చారి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సరస్వతి మేడం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ ను కలిసిన జువ్వడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వీవేక్ వెంకటస్వామి తో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు మంగళవారం రోజున హైదరాబాద్ లో సచివాలయం నూతన ఛాంబర్ లో భేటీ అయ్యారు రాష్ట్ర గ్రంధాలయసంస్థ చైర్మన్ తోపాటు మంత్రి ని మర్యాద పూర్వక ముగా కలసి నట్లు జువ్వడి కృష్ణారావు పేర్కొన్నారు

# ఇందిరా మహిళా శక్తి సంబరాలకు కేశంపేటలో ఘనంగా ప్రారంభం



ప్రజా గొంతుక. జులై 8(షాద్ నగర్)కేశంపేట మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో "ఇందిరా మహిళా శక్తి సంబరాలు" ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల అభివృద్ధి అధికారి కిష్టయ్య ముఖ్య అతిథిగా హాజరై, మహిళా సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. స్కూల్ యూనిఫాం కుట్టు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పౌల్ట్రీ, డైరీ, పాడి పరిశ్రమలు, ఎంటర్ప్రైజెస్, సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు, గోదాములు, పెట్రోలు బంక్‌లు వంటి అవకాశాల ద్వారా లక్షలాది మంది మహిళలు స్వయం సమృద్ధి దిశగా సాగుతున్నారని వివరించారు. ఒక కోటి మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కార్యదర్శి సుగుణమ్మ, కోశాధికారి గీత, ఎపియం భగవంతు, సీసీలు రామచంద్రయ్య, మల్లేశ్, యాదయ్య, నర్సింహా, అకౌంటెంట్ కవిత, వివిధ గ్రామాల మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ శక్తి సంబరాలు జూలై 7 నుంచి 18 వరకు కొనసాగనున్నాయి. 7న జిల్లా స్థాయి, 8న మండల స్థాయి, 9న గ్రామ స్థాయి సమావేశాలు జరుగుతుండగా, 10నుండి 18 వరకు నియోజకవర్గ స్థాయిలో వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాలు ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడనున్నాయి.

# కళాశాలను సందర్శించిన డిప్యూటీ సెక్రటరీ హేమచందర్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం : మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ డిప్యూటీ సెక్రెటరీ హేమచంద్ర మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో గల తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు. స్థానిక ప్రిన్సిపాల్ కృష్ణవేణి అధ్యక్షతన అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా దృష్టి సారించాలన్నారు. విద్య అభివృద్ధికి తోడ్పాటు అందించేలా విద్యాబోధన ఉండాలన్నారు. డ్రాప్ అవుట్స్'పై దృష్టి పెడుతూ కళాశాలకు ప్రతి విద్యార్థి హాజరయ్యేలా చూడాలన్నారు. మౌలిక వసతుల కల్పనకు, హాస్టల్ సమస్యకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు
మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక
నూతన కమిటీ అధ్యక్షుడిగా తడక నర్సింహా
జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన కమిటీ అధ్యక్షుడిగా తడక నర్సింహా అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం న్యాయ పోరాటం చేస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలోని రఘుపతి కాంప్లెక్స్ లో టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు.టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీటిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడిగా తడక నర్సింహ,కార్యదర్శిగా కోర్వీ సురేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాందాస్, మిద్దింటి ప్రభాకర్,మీసాల శ్రీనివాస్ రావు, సహాయ కార్యదర్శులుగా పార్లకుర్ల వెంకటేష్,మారమోనీ ప్రశాంత్, కోశాధికారిగా రాజు, ప్రచార కార్యదర్శిగా రాజేశ్వరిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ రిపోర్టర్లు గణేష్ ,సురేష్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు శ్రీరాములు,శేఖర్, ఆంజనేయులు,చండీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు తడక నర్సింహా మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# బుక్స్ ఆర్థిక సహాయం అందచేసిన శంభీపూర్ రాజు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్కొయ్యలగూడెం గవర్నమెంట్ ప్రాథమిక ప్రైమరీ స్కూల్ లో గౌరవ ఎమ్మెల్సీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మరియు బి ఆర్ స్ యూత్ ప్రెసిడెంట్ శంబిపూర్ రాజు అన్న గారు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే పిల్లలకు హ్యాండ్ రైటింగ్ మరియు మీరుగైన చదువు గురించి ఎవరికి తాగట్టు గా వారికి బుక్స్ కి ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది ఇందులో భాగంగా దీనికి తోడుపాడిన కొయ్యలగూడెం క్రికెట్ అసోసియేషన్ సభ్యులు శ్రీ పిల్లలమర్రి సాయి కుమార్ మరియు కరీంకొండ ధనంజయ్,చెన్న శంకర్, నారాని భాస్కర్, తాటి శివ, అల్మాస్ పేట రామ్ గౌతమ్, రుద్ర కరణ్, అల్లాడి నవీన్ గౌడ్,కొలను వినయ్,బన్నీ తదిరులు పాల్గొని పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఇలాంటి అవకాశాన్ని మాకు ఇచ్చిన స్కూల్ హెడ్ మాస్టర్ యాదయ్య సార్ కి మరియు సుజాత మేడం గారికి రజిని మేడం నిర్మల మేడం మరియు వనిత మేడం గారికి ధన్యవాదాలు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 09 జులై 2025

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



## అంగన్వాడిలో పలకలు, పండ్లు పంపిణీ

## వైయస్ జగన్ వీర అభిమాని బొడ్డు ప్రవీణ్..







ప్రజా గొంతుక/ బచ్చన్నపేట/ జనగామ జిల్లా: మంగళవారం రోజున జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.బచ్చన్నపేట మండలంలో కేసిరెడ్డిపల్లి, బండా నాగారం గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పలకలు, పండ్లు అందించి, కేక్ కట్ చేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ను అధికారంలో నిలిపి ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధికి సంక్షేమనికి నిదర్శనమైన పథకాలను రైతులకు ఉచిత కరెంటు, ఆపధకాలంలో వున్నవారికి 108 వాహనం సర్వీస్, పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ, ఇండ్లు లేని నిరుపేదలుకు ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరవేసి వారధి మీసేవ, భూములపైన సమగ్ర సర్వే చేయించి తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఆర్ ఓ ఆర్ చట్టం ఇలాంటి ఎన్నో పథకాలను భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసి,అమలు చేసిన గొప్ప నేత అని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నీటిపారుదలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తెలంగాణలో ప్రాణహిత చేవెళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యాసరపు కరుణాకర్, జరిపోతుల శ్యామ్, తాండ్ర నవీన్, తాండ్ర నవీన్ కుమార్, గణిపాక గణేష్, ఎర్రవెల్లి సుధాకర్, ఎర్రవెల్లి అజయ్, పసుల అరుణ్, తదితరులు పాల్గొన్నారు

# తమ్మడపల్లిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వై ఎస్ రాజశేఖర్



రెడ్డి జయంతి సందర్భంగా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ,పెన్నులు పెన్సిల్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్సార్ మహనీయుడు అని పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నేత అని కొనియాడారు. వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేయడం జరిగిందని, ఆ తర్వాత మళ్లీ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కొడవటూరు డైరెక్టర్ కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,యూత్ అధ్యక్షుడు దొమ్మాట చందు ,మేకల రమేష్, పిడుగు యాదగిరి ,కుడుదల ఎల్లయ్య ,బాదం కిష్టయ్య ,అబ్బసా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలి..

## ఓదెల తహసీల్దార్ దిరాజ్ కుమార్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంవర్షాకాలం సందర్భంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ దిరాజ్ కుమార్ మాట్లాడుతూ,,మండలంలో భారీ వర్షాలు వస్తున్నాయని సమాచారంతో అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేస్తూ ఇరిగేషన్ మరియు విద్యాశాఖ పంచాయతీ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు గ్రామాలలో ఉన్న చెరువులను పర్యవేక్షిస్తూ మత్తల్లు ఎలా ఉన్నాయి చెరువుల స్థితిగతులు ఎలా ఉన్నాయని విషయం పూర్తిగా సమీక్షించాలని అన్నారు. అదేవిధంగా విద్యాశాఖ అధికారులకు ఆదేశిస్తూ భారీ వర్షాలు కారణంగా వివిధ గ్రామాలలో పాఠశాలలను సందర్శిస్తూ శిథిలవస్థలో ఉన్న పాఠశాలలను విద్యార్థులను దూరంగా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా పంచాయతీ అధికారులకు ఆదేశిస్తూ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని తొలగించేందుకు ఆదేశాలు జారీ చేయాలని ఆ భవనాల్లో నివసిస్తున్న వ్యక్తులను తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ తిరుపతి, ఎంఈఓ వై రమేష్, ఇరిగేషన్ ఏఈ దేవరాజ్, మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణ జ్యోతి మండల మహిళా సమాఖ్య

## ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు





జులై 8 ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని స్వర్ణ జ్యోతి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 12 నుండి 18 తేదీలలో జరగబోయే ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి సంబంధించిన ముందస్తు ప్రత్యేక సమావేశం స్వర్ణ జ్యోతి మండల సమైక్య సంఘం అధ్యక్షురాలు అన్నం పవిత్ర అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు విచ్చేసి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం లోన్ల రూపంలో డబ్బులు ఇవ్వడం ఎలక్ట్రిక్ బస్సులు నిర్వహణ మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అప్పగింత సోలార్ ప్లాంట్లు గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫార్మ్స్ కుట్టడం వంటి కార్యక్రమాలలో ఉపాధి అవకాశాలు కల్పించాయని అంతేకాకుండా భవిష్యత్తులో పెట్రోల్ బంకుల ఏర్పాటు మహిళలకు అప్పగించే కార్యక్రమము ఉన్నదని ఇన్ని విధాలుగా ప్రభుత్వము మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. అంతేకాకుండా రుణాలు తీసుకున్న మహిళలకు వి ఎల్ ఆర్ లు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు. రుణం తీసుకున్న మహిళలు దురదృష్టవశాత్తు మరణిస్తే వారు తీసుకున్న రుణం పూర్తిగా మాఫీ చేసే ఇన్సూరెన్స్ రూపంలో కల్పించారని చదువు మధ్యలో మానేసిన మహిళలకు ఉల్లాస్ టాస్ ద్వారా విద్యను అభ్యసించే కార్యక్రమాలు చేపడుతుందని మహిళలందరూ వీటిని గూర్చిన సమగ్ర సమాచారం మహిళా సంఘాలలో ప్రతి ఒక్కరికి తెలిసేలా రానున్న 12,18 తేదీలలో జరుపుకోబోయే మహిళా శక్తి సంబరాలలో వీటి గురించిన అవగాహన మహిళా సమాఖ్య సభ్యులు ఎక్కువ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య సభ్యులతో కలసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిపిఎం దయాకర్ శ్రీనిధి ఆర్ఎం రమేష్ ఎంపీడీవో అనిల్ కుమార్ మాజీ ఉపసర్పంచ్ బొడ్డు అరుణ రవీందర్ ఏపిఎం అనిత,కోటేశ్వర్ సిసి కవిత స్వర్ణ జ్యోతి మండల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజశేఖరుని

## రాజనీతిజ్ఞతకు జన్మదిన శుభాకాంక్షలు:

**ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు**

జనాల గోడు తెలిసిన
జనమే నినాదం అని వెలసిన
జెండాను రూపొందించుకొని
జన జాగృతిక తోవ పట్టిన
తీర మెరిగిన తాత్వికుడు
నేర్చుకోవాలి నానుడి అర్థాన్ని
నడవడికల పరమార్ధాన్ని
అర్థమంతమైన అధముల అంతరాన్ని
అందుకోవాలి ఆదుకోవాలి

తీరం తెలవని దారిని పట్టిన
దీన బంధువుల విలువలని
తెలుగు ప్రజల తీరుతెన్నులను
తెగువ కల తీరులు తెలిసిన
తెగింపు పదానికి తీర్థం
మాట తప్పని మనిషి మెచ్చే
గొప్ప గుణం తరించిన

గాత్రం నినాదమై మోగుతున్న
పాలక పక్షం ప్రతిపక్షం ఏదైనా
ప్రజలే పాలకులుగా పరమార్థం

రాయబోవు చరిత్రలెన్నో
రాయాల్సిన శకాలు ఎన్నో
ఎదురు చూస్తున్నాయి నీకోసం
నీ వాదం కోసం నీ తపన కోసం
నీవే చరిత్రకు ఆధారం
నిలయం నిగూడెం నీ ఆలోచనలే
సాగవయ్య సచ్చరిత్ర గల
నవ సమాజాన్నిశాసించే జగన్మోహనుడా
జాతీ అభివృద్ధికై జాగ్రత్తగా

ఊరు వాడలా నీ నినాదమే
నలుగురి వాదంగా నాణ్యమైనదిగా
పంచి పెట్టిన పేరు నీదే
ప్రజల గుండెల గోస విన్న
గోప్యమైన మనసెరిగిన
గొప్ప గుణం గోచరించిన
భిన్న వాదాల బహుళ నినాదం

రాజసం నిండిన రారాజు
రాజ్యానికి అర్థం చెప్పిన
పరమార్ధం చూపించిన
ప్రతిభకు ప్రోద్బలం నింపిన

ఎదురులేని ఎదుగురి ఇంట
శిఖరాలకు ఎత్తులను మెత్తిన
రాబోవు తరాలకు పునాదులు
పరిచిన రాజశేఖరుడా
రాజమకుటం నిలువెత్తు నిండిన
అందుకో అనువైన మనుషుల
హార్దిక జన్మదిన శుభాకాంక్షలు!!

**ఇట్లు,**
**రేఖల ప్రభాకర్**
**డి ఈ ఈ**



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# విద్యార్థి సంగం కుల సంఘాలు డబ్బుల కోసం ప్రైవేట్

# పాఠశాలలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు

## వారిపై చర్య తీసుకోండని కలెక్టరుకు సిపికి ఫిర్యాదు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం ట్రాస్మా జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి జిల్లా కోశాధికారి పూదారి చంద్రమోహన్ గౌడ్ కలెక్టర్ కుమార్ దీపక్ కు రామగుండం కమిషనర్ను కలిసి వినతి పత్రం అందజేసినారు సంఘంలోని పలు పాఠశాలలను విద్యార్థి సంఘాల కుల సంఘాల బెదిరింపులు, వారు డబ్బులకోసం పాఠశాల యాజమాన్యాలను బ్లాక్మెయిల్ చేయడం, అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారులు ఇచ్చే అనవసరపు నోటీసులతో పాఠశాలలను ప్రశాంతంగా నడుపలేక పోతున్నాం.

ముఖ్యంగా మంచిర్యాల జిల్లాలో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు ఉన్నాయని, విద్యార్థి సంఘాలు, కులసంఘాలు పాఠశాలలో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్నారని మా ప్రైవేట్ పాఠశాలలపై అధికారులకు ఫిర్యాదు చేయడమే కాకుండా స్వయంగా వారే తనిఖీ చేస్తామని పాఠశాల సమయంలో పాఠశాల ఆవరణలోకి వచ్చి పాఠశాలను సజావుగా నడుపకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ ఇచ్చిన గుర్తింపు ప్రకారం మేము పాఠశాలను నడుపుతున్నాము. కానీ చాలామంది ఎలాంటి గుర్తింపు లేకుండా ఏ యూనివర్సిటీలో చదవకుండా కొంత మంది, ఉద్యోగాలు చేస్తూ కొంతమంది, పెళ్ళి అయి వారి పిల్లలు ఏదో ఒక పాఠశాలలో లేదా కాలేజీలో చదివిస్తున్న వారు కొంతమంది విద్యార్థి సంఘ నాయకుడిని అనిచెప్పుకొని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను బెదిరిస్తూ బ్లాక్మెయిల్ చేస్తున్నారు. విద్యార్థి సంఘానికి నాయకుడిగా ఉండాలంటే వారు ఏదైనా యూనివర్సిటీలో(దూర విద్య కాకుండా) విద్యను అభ్యసిస్తూ ఉండాలి. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా మన మంచిర్యాల జిల్లాలో ఇలాంటి వారు విద్యార్థి సంఘ నాయకులుగా చెలామణి అవుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇలాంటి నకిలీ విద్యార్థి సంఘాలు వారు అడిగిన డబ్బులు ఇవ్వకపోతే ఆ పాఠశాలపై లేనిపోని అబద్ధపు ప్రచారం చేసి పాఠశాల ఆస్తులను ధ్వంసం చెస్తున్నారు. తెలంగాణా రాష్ట్రంలో ప్రైవేట్ హాస్పిటలలో వారి ఆస్తులను రక్షణకోసం, ఎవరైనా ధ్వంసం చేస్తే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకునే విధంగా ఏదైతే యాక్టి ఉన్నదో, దానిని మా ప్రైవేట్ పాఠశాలలకు కూడా వర్తించే విధంగా చూదాలని మనవి చేస్తున్నాము.జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంకోసం మా ప్రైవేట్ పాఠశాలలకు లేనిపోని నోటీసులు ఇచ్చి మండల విద్యాశాఖ అధికారులతో తనిఖీలు చేయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మేము ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వ్యతిరేఖం కాదని తెలియజేస్తున్నాము.

మా ప్రైవేట్ పాఠశాలలు అన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే నడుస్తున్నాయని తెలియజేస్తూ, జిల్లా విద్యాశాఖ అధికారులు మా సంఘంలోని కొన్ని పాఠశాలలకు ఆర్.టి.ఐ ఆక్ట్ కింద నోటీసులు ఇస్తున్నారు.. కానీ ప్రైవేట్ పాఠశాలలకు ఆర్ టి ఐ చట్టం వర్తించదని గతంలో పలుమార్లు జిల్లా విద్యాశాఖ అధికారికి వివరణ ఇచ్చినా కూడా మళ్ళీమళ్ళీ నోటీసులు ఇస్తున్నారు. అదేవిధంగా జర్నలిస్ట్ పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రొసీడింగ్ ఇచ్చినారు. కానీ దీనిపైన కోర్టు స్టే ఆర్డర్ ఉన్నది. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పుడు కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ప్రొసీడింగ్ రిలీజ్ చేస్తే అది కోర్టు ధిక్కరణ అవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేసినాము. కొన్ని పాఠశాలలో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్నారని నోటీసులు ఇస్తున్నారు. ఇలా చాలా అంశాల పైన నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా పలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను టీసీ, బోనఫైడ్ లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ చేసుకుంటున్నారు. ఎలాంటి సర్టిఫికెట్ లేకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తీసుకోవడమే కాకుండా %ఖణ×ూజు%ం నుంచిఆ విద్యార్థుల పేర్లు తొలగించాలని ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలపై మండల విద్యాశాఖ అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. కానీ ఆ విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో చదివి వేల రూపాయల ఫీజులు కట్టకుండా ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్నారు. ఏదైనా ఒక పాఠశాలలో చదివి వేరే పాఠశాలకు వెళ్లాలంటే టీసీ బోనఫైడ్ సర్టిఫికెట్ లేకుండా వెళ్లవచ్చా? టీసీ, బోనఫైడ్ సర్టిఫికెట్లు లేకుండా అడ్మిషన్ తీసుకోవడం కరెక్ట్ అయితే మోడల్ స్కూల్ లలో గురుకులాలలో సీటు వస్తే ఎందుకు ఆ సర్టిఫికెట్ అడుగుతున్నారు? స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలో ప్రభుత్వ పాఠశాలకు ఒక నిబంధన గురుకుల మోడల్ స్కూల్ లకు ఒక నిబంధన ఉంటుందా? ఇలాంటి సందేహాలు మాలో ఉన్నాయి. ఈ సందేహాల నివృత్తి చేయించగలరు.అదేవిధంగా కొంత మంది మాదే అసలైన ట్రస్మా గుర్తింపు సంఘం అని అధికారుల వద్ద తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు కానీ అసలైన ట్రస్మ సంఘం మాదేమని తెలియజేస్తూ, దానికి సంబంధించిన రాష్ట్ర మరియు జిల్లా సొసైటీ కాపీని మీకు సమర్పిస్తున్నాము. అలా నకిలీ సంఘాలకు, నకిలీ విద్యార్థి సంఘం నాయకులకు జిల్లా విద్యాశాఖ అధికారులు సహకరించకుండా చూడాలని లేఖలో పేర్కొన్నారు

